بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్, నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 16

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

19 మార్చి 2018, 02 షహబాన్ 1439 హి.ఖ, 19 షహాదత్ 1397, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمۡرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلِکُلٍّ وِّجۡہَۃٌ ہُوَ مُوَلِّیۡہَا فَاسۡتَبِقُوا الۡخَیۡرٰتِ ؕ اَیۡنَ مَا تَکُوۡنُوۡا یَاۡتِ بِکُمُ اللّٰہُ جَمِیۡعًا ؕ اِنَّ اللّٰہَ عَلٰی کُلِّ شَیۡءٍ قَدِیۡرٌ ﴿۱۴۹﴾

“ ప్రతి వ్యక్తికి ఒక లక్ష్యముండును. దాని ప్రభావము అతనిపై ప్రబలముగా నుండును. కనుక సత్కార్యములను త్వర త్వరగా ఆచరించుడు. మీరెక్కడన్నను అల్లాహ్ మిమ్ములను కలవి ఏక మొనర్చును. నిశ్చయముగా అల్లాహ్ అనుకున్నది సాధించగల సర్వ శక్తిమంతుడు. ”

**(బఖ్రహ్ :149)**

**నా చిహ్నాలు వెలువడని ఏ జాతి, ఏ వర్గము కూడ లేదు. నా చిహ్నాలకు నిదర్శకులుగా లేని వారు కూడ ఎవరు లేరు. ఒకవేళ నా చిహ్నాలకు సాక్షులుగా 10 కోట్ల మంది ఉన్నారని తెలిపినా కూడ ఆశ్చర్యపోవలసిన పని లేదు. కాని వ్యతిరేకుల స్థితిని చూస్తుంటే విచారం కల్గుతుంది. వారు ఎలాంటి ప్రయోజనంను పొందలేదు. వారికి చూపించిన చిహ్నాలను ఒకవేళ హజ్రత్ మరియమ్మ కుమారుడైన ఏసు యూదులకు చూపించినచో వారు జురిబత్ అలైహిము జిల్లత్ గా మారేవారు కాదు. ఒకవేళ లూత్ జాతి చూసినచో వారు ఒక భయంకరమైన భూకంపంనకు గురి అయ్యేవారు కాదు. కాని విచారకర విషయమేమనగా వారి హృదయాలు రాళ్ళకన్న కఠినముగా మారిపోయాయి**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

128వ నిదర్శనము: 11 ఫిబ్రవరి 1906న బెంగాలీలను గూర్చి ఒక భవిష్యవాణి చేయడం జరిగింది. ఆ భవిష్యవాణి పదాలు ఈ విధముగా గలవు. “ గతంలో బంగ్లా గూర్చి జారి చేసిన ఆదేశం, ప్రస్తుతం వారి హృదయాలు ఆనందమయమవును.” దీని వాస్తవమేమనగా అందరికి తెలిసిన విషయమేమనగా, ప్రభుత్వం బెంగాలును విడదీస్తున్నట్లుగా ఆదేశాలు జారి చేసింది. ఈ ఆదేశం బెంగాలీల మనోభావాలను పూర్తిగా దెబ్బతీశాయి. ఎంతగా దెబ్బతీశాయనగా, వారి ఇళ్ళలో శోకము మిగిలింది. వారు బెంగాలును విడదీయకూడదని చాలా వరకు ప్రయత్నించారు. అయినా కూడ ఈ విషయంలో వారు సఫలీకృతులు కాలేకపోయారు. వారి అల్లరులు, అలజడులు ఆంగ్లేయ ప్రభుత్వంనకు రుచించలేదు. అందువలన వారి చర్యలకు ఫలితముగా వారిపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకున్నారో వాటిని ఇక్కడ ప్రస్థావించవలసిన అవసరం లేదు. ప్రత్యేకించి బెంగాలీలు ఫిలర్ లెఫ్టినెంట్ను తమ యమదూతగా భావించేవారు. అనుకోకుండా ఆ రోజులలో బెంగాలీలు వారి ఉన్నతాధికారుల చేతులలో అనేక కష్టాలను అనుభవించిరి. సర్ ఫిలర్ గారు నిర్వాహాన రీత్య చాలా సమస్యలను ఎదుర్కొనసాగిరి. ఆ సమయంలో నాపై పై సువార్త వాణి అవతరించినది. అనగా గతంలో బంగ్లా గూర్చి జారి చేసిన ఆదేశం, ప్రస్తుతం వారి హృదయాలు ఆనంద మయమవును. కావున నేను ఈ భవిష్యవాణిని ఆ రోజులలోనే ప్రచురించాను. ఈ భవిష్యవాణి ఏ విధముగా పూర్తి గావించబడినదనగా, ఏ బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్ సర్ ఫిలర్ ద్వారా వారు కష్టాలను ఎదుర్కొన్నారో, వారి ఆర్తనాధాలు దేవుని వద్దకు చేరుకున్నవో, అతి కష్టంపై వారి కాలంలో జీవినం సాగించిరో ఆ గవర్నర్ ఒక్కసారిగా రాజినామ చేయడం జరిగింది. ఏ కారణం చేత అతడు రాజినామ చేసినాడో ఆ కాగితంను ప్రభుత్వం విడుదల చేయలేదు. ఏది ఏమైనప్పటికి ఫిలర్ గారు రాజినామ చేసినందున బెంగాలీలు ఎంతో హర్షమును వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అక్కడి బెంగాలి పత్రికలు ఎంతో పెద్ద పెద్ద అక్షరాలతో ప్రచురించాయి. మొత్తానికి బెంగాలీలు సర్ ఫిలర్ రాజినామతో చాలా సంతోషించారు. వారి సభలు, వారి యాత్రలు, వారి నినాదాలు కూడ ఇందుకు సాక్ష్యం. అంతేగాకుండా ఫిలర్ రాజినామ చేయడంను ప్రభుత్వం తమ పై ఉపకారం చేసిందని కూడ భావించుకోసాగిరి. మొత్తానికి ఏ కారణం చేత ఫిలర్ రాజినామ వ్యవహారాన్ని ప్రభుత్వం గోప్యముగా ఉంచినచో ఆ కారణం బెంగాలీల ఆనందంలో కనిపించసాగింది. ఇంతకు మించి ఈ భవిష్యవాణి పూర్తి అయింది అని తెలుపడానికి ఇంకా ఎలాంటి నిదర్శనాలు కావాలి. వాస్తవానికి బెంగాలీలు తమ ఆనందమును స్వయముగా అంగీకరించారు. పైగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నా ఈ భవిష్యవాణి కేవలం మన సంచిక అయినా రివ్యూ యూ ఆఫ్ రిలిజియన్‌లోనే ప్రచురించబడలేదు. పంజాబ్‌లోని అనేక పత్రికలలో ఈ భవిష్యవాణి ప్రచురించబడింది. అంతేగాకా బెంగాలు కు చెందిన కొన్ని ప్రముఖ పత్రికలు కూడ ఈ భవిష్యవాణిని ఎంతో గొప్పగా ప్రచురించాయి.

నా ఈ భవిష్యవాణి పూర్తి గావించబడినది అని నిరూపించుటకు మరోక ఆధారమేమనగా, కలకత్తా నుండి వెలువడే ప్రముఖ పత్రిక అయినా అమృత్ బాజార్ పత్తర్ అనే ఆంగ్ల పత్రికలో ఈ విధముగా ప్రచురించబడింది. ఆ వాఖ్యమును లాహోర్ నుండి వెలువడే సివిల్ అండ్ మిల్టరి గెజిట్ అనే పత్రిక 22 ఆగష్టు 1906వ సం॥లో ఈ విధముగా ప్రచురించది. “ విశ్వసనీయమైన సమాచారమేమనగా, వారి అనగా ఫిలర్ గారి నాయకత్వం వహించు వారు ప్రత్యేకించి మనోభావాలను హర్షింపజేయు ప్రణాళికను ఎంచుకొనును. ఇది మా లక్ష్యమునకు అనుగణముగానే ఉన్నది అని తెలుపుటలో ఎలాంటి సంశయ పడవలసిన అవసరం లేదు.”

పైన తెల్పిన పత్రికలో ప్రచురించిన ఈ వాఖ్యము కూడ బహిర్గతం చేయునదేమనగా, తప్పకుండా లెఫ్టినెంట్ గవర్నర్ గారు బెంగాలీలకు ఆనందమును కల్గించునని వారు ఈ విషయంలో తమ సంతృప్తిని వ్యక్త పర్చారు. కావున ఈ పత్రిక కూడ నా భవిష్యవాణి పూర్తి గావించబడినదని సాక్ష్య మిచ్చుచున్నది.

మరల మేము మా భవిష్యవాణి పూర్తి గావించబడినదని తెలుపుటకు మరోక సాక్ష్యమును మీ ముందు ప్రవేశపెట్టెదము. అదేమనగా అంగ్లేయ అధికారులు సుమారు 50 సంవత్సరాల పాటు అధికారులుగా పరిపాలిస్తూ సివిల్ అండ్ మిల్టరి గెజిట్ లాహోర్ పత్రికలో దివి 24 ఆగష్టు 1906లో ఈ విధముగా ప్రచురించిరి. సర్ ఫిలర్ రాజినామ చేయడం నిశ్చయముగా బెంగాలి వారి అభిప్రాయమనకు అనుకూలముగా ఉన్నది.

నా చిహ్నాలు వెలువడని ఏ జాతి, ఏ వర్గము కూడ లేదు. నా చిహ్నాలకు నిదర్శకులుగా లేని వారు కూడ ఎవరు లేరు. ఒకవేళ నా చిహ్నాలకు సాక్షులుగా 10 కోట్ల మంది ఉన్నారని తెలిపినా కూడ ఆశ్చర్యపోవలసిన పని లేదు. కాని వ్యతిరేకుల స్థితిని చూస్తుంటే విచారం కల్గుతుంది. వారు ఎలాంటి ప్రయోజనంను పొందలేదు. వారికి చూపించిన చిహ్నాలను ఒకవేళ హజ్రత్ మరియమ్మ కుమారుడైన ఏసు యూదులకు చూపించినచో వారు జురిబత్ అలైహిము జిల్లత్ గా మారేవారు కాదు. ఒకవేళ లూత్ జాతి చూసినచో వారు ఒక భయంకరమైన భూకంపంనకు గురి అయ్యేవారు కాదు. కాని విచారకర విషయమేమనగా వారి హృదయాలు రాళ్ళకన్న కఠినముగా మారిపోయాయి.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 309).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:-

## దైవ మార్గంలో ప్రచారం చేయు కార్యకర్తల కోసం పాఠ్యాంశము.
## ముందు మాట

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం.

ప్రజలను దైవమార్గంలోకి ఆహ్వానించడాన్ని, వారికి ప్రచారం చేయడాన్ని, వారిలో భక్తి భావనను కల్పించడాన్ని ఉత్తమ చర్యగా అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనెను. ఈ ప్రాథమిక సిద్ధాంతాన్ని దృష్టి యందుంచుకొని ఈ దిశగా మార్గదర్శనం చేయుటకై అల్లాహ్ తాలా అన్ని యుగాలలో అవతారులను ఈ ప్రపంచంలో అవతరింపజేసెను. వారు ప్రకటితమై మూర్ఖత్వము. భ్రష్టత్వంలో పడిఉన్న మానవజాతిని ఏకేశ్వరుడైన అల్లాహ్ వైపు ఆహ్వానించిరి. ఒక విధముగా చూసినచో ఇది సాధారణమైన విషయం కాదు. ఈ కార్యాచరణ ప్రవక్తల లక్షణం, పావన విధానం. ఈ కార్యమును ప్రవక్తలందరిలో ఉత్తమముగా శ్రేష్టముగా మన ప్రియతమ నాయకులు, హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా అహ్మద్ ముజ్‌తబ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించిరి. వారి (స) జీవితమంతయు దైవమార్గంలోకి ఆహ్వానించు బాధ్యతలను నెరవేర్చుటలోనే గడిచిపోయింది. వారు (స) ప్రచారం చేయు ఏ ఆవకాశమును కూడ వదులుకోలేదు. ఈ మార్గంలో వారు దు:ఖములను భరించిరి. కష్టాలను సహించిరి. కొట్టబడిరి, తిట్టబడిరి, అయినా కూడ ఎల్లప్పుడు వారు సహనంనే ప్రదర్శించిరి. ఎంతో నిశ్చలత్వంతో తమ ప్రకటన తొలి రోజు నుండి ఈ ప్రపంచం నుండి పయణించు చివరి క్షణాల వరకు దైవ సందేశమును చేరవేయుటలో ఏనాడు కూడ ఎలాంటి అలసత్వంను ప్రదర్శించలేదు.

మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ విచ్ఛిన్నితిని గూర్చి ప్రత్యేకముగా, ముసల్మానుల విజ్ఞాన, ఆచరణ, ఆధ్యాత్మిక, సామాజిక, విశ్వాస బలహీనతలను గూర్చి సర్వ సాధారణముగా నేటి నుండి 1500 సంవత్సరాల క్రితమే హెచ్చరిస్తూ, మరల దేవుని ఏకేశ్వరత్వంను, మరియు ఏకేశ్వరోపాసనంను చాటి చెప్పునటు వంటి వ్యక్తిని గూర్చి భవిష్యవాణి చేసిరి. ఆ విధముగా అల్లాహ్ తాలా తన వాగ్దానము మేరకు సయ్యద్నా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారిని ఖాదియాన్ వంటి ఒక పవిత్ర నగరంలో మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మన్ఊద్‌గా అవతరింపజేసెను.

వారు (అ) శంఖమును పూరించినట్లుగా ఇట్లు ప్రకటన చేసిరి.

" మన దైవమే మన స్వర్గం, మన స్వారస్యమంతయు మన దైవంలోనే ఉంది."

ఖాదియాన్ వంటి అపరిచిత నగరం నుండి వెలువడినట్టి ఈ ఏకేశ్వరోపాసన నినాదం నేడు ప్రపంచములో గల రెండు వందల కన్న అధిక దేశాలలో రాత్రింభవళ్ళు మారుమ్రోగుచుంది.

దైవ మార్గంలోకి ఆహ్వానించాలనే తపన, ప్రపంచమునకు మార్గదర్శనము చూపాలనే ఆవేదన తమ ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉన్నట్లుగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హృదయంలో కూడ ఉండేది. వారి (అ) ఉపదేశముల ద్వారా దానిని అంచన వేయవచ్చును. వాటిని ఎంతో సంక్షిప్తముగా ఈ పుస్తకపు చివరి భాగంలో పొందుపర్చడం జరిగింది.

కావున నేటి ఈ శుభప్రదమైన యుగంలో ఇస్లాం ధర్మపు స్వచ్ఛమైన, సూటిగా గల మార్గంలో ప్రపంచ ప్రజలందరిని నడిపించుటకు వారిని దైవమార్గంలోకి ఆహ్వానించు బాధ్యత, ఇస్లాం జండాను ఎగరవేయవలసిన ఘనకార్యము ముహమ్మదియ్య మసీహ్ సమాజీకులపై అనగా అహ్మదియ్య జమాఅత్ సభ్యులపై గలదు. అందువలన ఇంతటి ప్రాముఖ్యతను సంతరించుకున్న ఈ బాధ్యతలను నెరవేర్చాలని జమాఅత్ సభ్యులకు సమయానుకూలముగా ఖలీఫాలు సూచించడం జరుగుతుంది. ఈ క్రమంలోనే అహ్మదియ్య జమాఅత్ నాలుగవ ఖలీఫా (ఉత్తరాధికారి) హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ రహ్మహుల్లాహ్ గారు ఇట్లనిరి:

" ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవకులారా! ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మ రక్షకులారా! మీరు ఏమి చేస్తున్నారు? మీకు ఎలాంటి బాధ్యతలు ఉన్నాయి? అనే విషయాన్ని మర్చిపోండి. మీలో ప్రతి ఒక్కరు ప్రచారకులే. ప్రతి ఒక్కరికి దైవ సన్నిదిలో సమాధానం ఇవ్వవలసి ఉన్నది. మీరు ఏ వృత్తి చేపట్టినా, మీరు ఏ పని చేస్తున్నా, ప్రపంచములో ఎక్కడ నివసిస్తున్నా, మీరు ఏ జాతికి చెందిన వారైనా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని వైపు ప్రపంచీకులను ఆహ్వానించడం, వారి అంధాకారములను ప్రకాశవంతముగా మార్చడం, వారి నిర్జీవ స్థితిని సజీవపర్చడం మీ ప్రథమ బాధ్యత " (అని గుర్తుంచుకొనుము.)

(జుమా ప్రసంగం పిబ్రవరి 25, 1983)

అదే విధముగా దుఆల ద్వారా, నమాజ్‌ల ద్వారా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలో నడుస్తూ ప్రపంచీకులందరిని అల్లాహ్ వైపు ఆహ్వానించుటకు నిరంతరము దైవ ప్రచారకులు కాగలరని మన వర్తమాన నాయకులు, ఐదవ ఉత్తరాధికారి హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జమాఅత్ సభ్యులను పదే పదే ప్రోత్సహించడం జరుగుతుంది.

ఎందుకనగా నేడు నలుదిక్కుల నుండి, నలు మూలల నుండి సమూహాలకు సమూహాలుగా అహ్మదియ్య జమాఅత్‌లో చేరు సమయం ఆసన్నమైనది. కావున ఒకరు కాదు, ఇద్దరు కాదు, వందలలో కాదు, వేలలో కాదు ఏకంగా లక్షల సంఖ్యలో మనకు దైవ ప్రచారకుల అవసరం గలదు.

ఈ ఉద్దేశంతోనే దైవ ప్రచారకుల కోసం ఎంతో సంక్షిప్తముగా, సులభమైన రీతిలో అవగాహన కల్పించుటకు గౌ॥ మౌలాన అబ్దుర్రషీద్ జియా గారు దైవ ప్రచారకుల శాఖ నిర్వాహక బోధకులు ఈ పుస్తకమును రూపకల్పన చేశారు. అల్లాహ్ తాలాతో చేయు దుఆ ఏమనగా, దీనిని ప్రజలకు ప్రయోజనకరముగా చేయుగాకా!, మన ఉత్తరాధికారి పిలుపును ఆలకించి మనలో ప్రతి ఒక్కరు సఫలీకృత ప్రచార కర్తలగుదురు గాకా! దేవుని ప్రీతిని పొందు వారమగుదుము గాకా! (ఆమీన్).

**బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు ముఖ్యగమనిక:-**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనుమతితో బదర్ తెలుగు వార పత్రిక వార్షిక చందాను పెంచడం జరుగుతుంది. నూతన మార్పుల తరువాత ఈ పత్రిక వార్షిక చందా 500 రూ॥ గా నిర్ణయించడమైనది. ఈ నిర్ణయిత చందా ఏప్రిల్ 2018 నుండి అమలులోకి వచ్చును. పేపర్. ప్రచురణ, తంతి తపాల మొ॥ వాటి ఖర్చులు పెరిగినందున తప్పని పరిస్థితులలో ఈ నిర్ణయం తీసుకోబడింది. కావున బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు చేయు విన్నపం ఏమనగా ఈ సంవత్సరం నుండి నూతనంగా నిర్ణయించబడిన చందాను చెల్లించుటకు ప్రయత్నించగలరు. అదే విధముగా బదర్ వార పత్రిక సంచాలకులకు, ప్రతి నిధులకు తెలియజేయు నదేమనగా ఈ నూతన ఆర్థిక సంవత్సరము నుండి పాఠకుల వార్షిక చందాను 500 రూ॥లుగా పరిగణలోకి తీసుకుంటు వారి నుండి సేకరించగలరని విన్నపం.

**ఇట్లు**

**మేనేజర్ బదర్ వార పత్రిక ఖాదియాన్.**

# జుమా ప్రసంగము

గొప్ప ప్రవర్తనలకు అలవర్చుకొనుట, అన్ని సందర్భాలలో సద్గుణములను ప్రదర్శించుట, గృహాలలో, సమాజంలో అన్ని దశలలో ఉన్నత నడవడికను అనుసరించుట, సొంత వారితో, పొరుగు వారితో ఉత్తమముగా వ్యవహరించుట వంటి విషయాలను గూర్చి ఏ ఇతర మతాలు తెలుపనంత వివరముగా, ఏ చిన్న అంశంను విడిచిపెట్టకుండా అన్నియు ఇస్లాంలో బోధించబడెను. కాని దురదృష్టవశాత్తు ఈ విషయాలలోనే ముసల్మానులు అధములుగా భావించబడుచున్నారు. వారి కర్మలు వారి వాక్కులకు భిన్నముగా ఉన్నందున ముస్లిమేతరుల విమర్శనలకు వారు గురి అవుచున్నారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణను చూసినచో మనకు వారిలో ఆశ్చర్యకర ప్రామాణికము కనిపించును. వారి వైవాహిక జీవితమును చూసినచో, ఒకచోట వారు తమ ఒక భార్య పొట్టితనమును మరొక భార్య హేళనగా చేయగా, వారు (స) ఆమే పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తపర్చిరి. అంతేగాకా ఒకరి మనోభావాలను ఎన్నడు దెబ్బతీయరాదని ఉపదేశించిరి. (సునన్ అబూదావూద్, కితాబుల్ అదబ్, బాబ్ ఫిల్ ఫియాబతి హదీస్ సంఖ్య 4875) మరొక చోట ఈ విషయమును గూర్చి వారు ఏ భార్యపై కూడ ఎలాంటి చిన్న పాటి అసంతృప్తిని వ్యక్త పర్చకూడదని ఇతర భార్యలకు నచ్చజెప్పిరి. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ ఎహ్కామ్, బాబ్ అల్ హుకుము ఫిమన్ కసరి షైఅ, హదీస్ సంఖ్య 2333).

కావున ఈ విషయాన్ని తెల్పుచు మరొక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: "ప్రవర్తనలు రెండు రకాలు. ఒక దానిని నేటి అధునిక విద్యావంతులు ప్రవేశ పెట్టుతారు. భేటి మొదలగు సందర్భములలో నోటితో అవునని తల ఊపుతారు. కాని హృదయములో దాంబికము, కపటముండును. ఈ ప్రవర్తనలు పవిత్ర ఖుర్ఆన్‌నకు విరుద్దమైనవి.

అశుద్దిపరుడు జంతువుల కన్న హీనుడు అనబడును. ఎందుకనగా వాటి చర్మము మరియు ఎముకలు కూడ పనికి వచ్చును. ఈ స్థితికి చేరుకున్న తరువాతయే మానవుడు **బల్‌హుం అజల్** (అరాఫ్:180)కు అనుగుణముగా పరివర్తనం చెందును. (చాలా దిగజారిన వ్యక్తిగా మారును.) అందుకే ప్రవర్తనలను సవరించుకొనుట చాలా ముఖ్యము. ఎందుకనగా పుణ్యములకు ప్రవర్తనలే తల్లివంటింది."

రెండవ విషయమేమనగా, సక్రమముగా అక్రమముగా తినుటలో పశువులు వ్యత్యాసం చూపవు. ( కొందరి పరిస్థితి కూడ ఇలాగే ఉంటుంది. ఎలాంటి పరిస్థితులో ఉండాలి, ఏ విధముగా ఉండాలి, ధర్మము ఏమి చెబుతుంది, ఎంత వరకు సంపాదించుటకు, తినుటకు అనుమతినిస్తుంది అనే విషయాలు వారికి తెలియవు.వారు కేవలం తమ జేబులు నింపుకొనుటకు, తమ బండగారములు నింపుకొనుటకు ప్రయత్నిస్తూనే ఉంటారు. కాని వారికి ఒక అంచనా అనేది ఉండాలి. అంతేగాకా ధర్మబద్ధత, అధర్మము అనే తేడాను జంతువులు పసిగట్టలేవు.)

కనుక మన ఏ పని కూడ ఇస్లాం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, మసీహ్ మౌవూద్‌ను అపనిందకు గురి చేయుటకు కారణము కాకూడదని జాగ్రతపడుతుండాలి. ఇస్లాం అందమైన బోధనలను మనము అందిచే వారము కావలెను. ప్రపంచమును దీనిచే ప్రభావితము చేయవలెను. దీనిని మించి మనము మన ప్రవర్తనల ప్రమాణమును పెంచుకొనుటకు అనుక్షణం ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా ఆస్థానములో మోకరిల్లి దుఆ చేయుచే అల్లాహ్ తాలా సహాయమును పొందువారమగుదుము గాకా!.

నమాజ్‌ల తరువాత నేనొక పరోక్ష జనాజ నమాజ్‌ను చదివించెదను. ఈ జనాజ గౌ॥ షేక్ అబ్దుల్ మజీద్ గారు తండ్రి షేక్ అబ్దుల్ హమీద్ డిఫెన్స్ సొసైటి కాలని, కరాచి వారిది. వీరు ఫిబ్రవరి 15, 2018న 88 సం॥ వయస్సులో పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

## సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 02 మార్చి 2018 ( 02 అమాన్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

గొప్ప ప్రవర్తనలకు అలవర్చుకొనుట, అన్ని సందర్భాలలో సద్గుణములను ప్రదర్శించుట, గృహాలలో, సమాజంలో అన్ని దశలలో ఉన్నత నడవడికను అనుసరించుట, సొంత వారితో, పొరుగు వారితో ఉత్తమముగా వ్యవహరించుట వంటి విషయాలను గూర్చి ఏ ఇతర మతాలు తెలుపనంత వివరముగా, ఏ చిన్న అంశంను విడిచిపెట్టకుండా అన్నియు ఇస్లాంలో బోధించబడెను. కాని దురదృష్టవశాత్తు ఈ విషయాలలోనే ముసల్మానులు అధములుగా భావించబడుచున్నారు. వారి కర్మలు వారి వాక్కులకు భిన్నముగా ఉన్నందున ముస్లిమేతరుల విమర్శనలకు వారు గురి అవుచున్నారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఆచరణల ద్వారా, వాక్కుల ద్వారా వివిధ సందర్భాలలో ఉన్నత సుగుణాలను అలవర్చుకోవాలని పదే పదే తమ సమాజీకులకు బోధించిరి. సాధరణముగా ముస్లింలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమను ప్రకటిస్తూనే ఉంటారు. కాని వాస్తవానికి వారి ఆదేశాలను, సాంప్రదాయాలను నామ మాత్రముగానే ఆచరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు ఏర్పాడుతాయని గ్రహించి, ఈ స్థితులు ఏర్పడిన తరువాత అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. కాని ఇటువైపు దృష్టి సారించుటకు వీరు నిరాకరించిరి. అంతటితో ఆగకుండా కొన్ని దేశాలలో, కొన్ని ప్రాంతాలలో వారిని వ్యతిరేకించుటలో కొందరు హద్దులను కూడ దాటివేసిరి. సాధారణ విలువలను విడనాడి, దుర్గుణాలు గలవారి కంటే హీనమైన స్థితికి దిగజారిఅతి నీచముగా, అసభ్యకరముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు వారిని విశ్వసించువారిని దూషించుచున్నారు. అందుకు ఫలితాన్ని కూడ ఈ ప్రపంచములోనే వీరు అనుభవించుచున్నారు. నేను ముందుగా తెల్పినట్లు ముస్లిమేతరుల విమర్శనలకు కారకులగుచున్నారు. వారి ఈ దుస్థితి అహ్మదీయులమైన మనకు అత్యున్నత విలువలను అలవర్చుకొనుటకు శాయశక్తుల ప్రయత్నించుటకు దొహదపడవలెను. ఇస్లాం బోధనల మేరకు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు చూపిన ఆదర్శము ప్రకారము అది ఏ రూపంలోనైనను మనము మన శక్తి సామర్థ్యములన్నింటిని ఏకం చేసి గొప్ప ప్రవర్తలను అలవర్చుకొనుటకు ప్రయత్నించాలి. లేనిచో మనము అహ్మదియులమని ప్రచారం చేసుకోవడంలో ఎలాంటి ప్రయోజనం ఉండదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణను చూసినచో మనకు వారిలో ఆశ్చర్యకర ప్రామాణికము కనిపించును. వారి వైవాహిక జీవితమును చూసినచో, ఒకచోట వారు తమ ఒక భార్య పొట్టితనమును మరొక భార్య హేళనగా చేయగా, వారు (స) ఆమే పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తపర్చిరి. అంతేగాకా ఒకరి మనోభావాలను ఎన్నడు దెబ్బతీయరాదని ఉపదేశించిరి. (సునన్ అబూదావూద్, కితాబుల్ అదబ్, బాబ్ ఫిల్ ఫియాబతి హదీస్ సంఖ్య 4875) మరొక చోట ఈ విషయమును గూర్చి వారు ఏ భార్యపై కూడ ఎలాంటి చిన్న పాటి అసంతృప్తిని వ్యక్త పర్చకూడదని ఇతర భార్యలకు నచ్చజెప్పిరి. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ ఎహ్కామ్, బాబ్ అల్ హుకుము ఫిమన్ కసరి షైఅ, హదీస్ సంఖ్య 2333). మరొకచోట పిల్లలను గొప్ప సద్గుణాలను పాటించాలని ప్రజల ఫలముల వృక్షాలను రాళ్ళతో కొట్టి కాయలను

వృదా చేయకూడదని ఉపదేశించారు. వారు ఒక బాలునికి ఒకవేళ నీకు ఆకలిని తట్టుకునే శక్తి లేనిచో చెట్ల క్రింద పడిన పండు ఖర్జూర పండ్లను తీసుకొని ఆరగించుము. కాని నేను మీ గురించి చేయు దుఆ ఏమిటనగా ఎలాంటి పరిస్థితిలో కూడ మీకు ఇలా చెట్ల క్రింద పడిన పండ్లను ఎరుకొని తినే దుస్థితి రాకూడదు. మీకు తప్పని పరిస్థితులు రాకూడదు. అల్లాహ్ తాలా మీ కొరకు సామాగ్రిని ఏర్పచుగాకా!. (సునన్ అబిదావూద్, హదీస్ 2622). ఈ దుఆ ద్వారా తమ అవసరాలను తీర్చుకొనుటకు అల్లాహ్‌ను యాచించుము. అంతేగాని తప్పుడ్రోవను అనుసరిస్తూ ఇతరుల సంపదను సేకరించకూడదని వారు (స) పిల్లలలో కూడ శ్రద్ధను కల్పించిరి. వాస్తవానికి తప్పని పరిస్థితులలో ఇలా క్రిందపడిన పండ్లను తీసుకొనుటకు అనుమతి ఉన్నాకూడ ఉన్నత ప్రవర్తనలను ప్రదర్శించవలెనని, అదియే పుణ్యకార్యమనబడునని హుజూర్ (స) సెలవిచ్చిరి. అదే విధముగా మరొక బాలుడు వేగముగా తన చేయ్యిని పల్లెములో కలియత్రిప్పుచూ భోజనం చేయుచుండగా, ముందుగా బిస్మిల్లాహ్ పఠించి, కుడి చేతితో భుజించుమని. ముందు నుండి తినుమని అతనికి ఉపదేశించిరి. (సహీ బుఖారి, కితాబు అత్తఅమతు బాబ్ తస్మియతు అల తఅమ్. హదీస్ 5376). కావున పెద్దవారిన తరువాత కూడ గొప్ప సద్గుణములను పాటించే విధముగా పిల్లలకు తగిన శిక్షణ అందించవలెను.

అబద్ధము ఒక పాపము. సత్యమొక పుణ్యము, సద్గుణము. దీనిని బాల్యము నుండే పిల్లల మనస్సులో నాటుకపోయేందుకు వారిట్లు ఉపదేశించారు. ఒక అనుచరుడు తమ బాల్యపు సంఘటనను ఇట్లు తెల్పిరి. ఒకసారి మా ఇంటికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిరి. నేను బాల్యంలో ఉండడం వలన కొద్ది సమయం తరువాతనే వారక్కడ ఉండగానే ఆడుకోవడానికి నేను బయటికి వెళ్ళసాగితిని. ఈ శుభకరమైన వాతవరణము నుండి దూరము పోకుండా ఉండుటకు నా తల్లి ఇటు రా, నువ్వు ఇక్కడే ఉండు, నేను నీకొకటి ఇచ్చెదనని అనినెను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా తల్లితో ఇట్లనిరి. నీవు ఇతనికి ఏమైనా ఇవ్వదలచితివా? అని ప్రశ్నించెను. అందుకు నా తల్లి నేను అతనికి ఒక ఖర్జూరము ఇచ్చెదనని తలిచినట్లుగా సమాధానం ఇచ్చెను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "నీవు ఇట్లు సంకల్పించనిచో, కేవలం బాలున్ని పిలుచుటకే అయినచో అది అబద్ధము చెప్పి పాపమునకు పాల్పడినట్లుగునని" తెల్పిరి. (సునన్ అబి దావూద్, కితాబుల్ అదబ్, బాబ్ ఫీ తష్దీద్ ఫి కజబి హదీస్ 4991). సత్యపు ప్రాముఖ్యత, అసత్యము పట్ల ద్వేషము ఆ బాలునికి బాల్యములోనే స్పష్టమయినవి. పెద్ద వయస్సుకు చేరుకున్నా కూడ వారు దానిని గుర్తించుకొని ఉల్లేఖించారు. ఆ తరువాత దాని ప్రాముఖ్యతను గూర్చి తెల్పిరి.

ఒకసారి ఒక వ్యక్తితో హుజూర్ (స) "నీవు అన్ని పాపములను వీడలేక పోయినచో అబద్ధమును విడిచి పెట్టుము. చివరికి ఒక అబద్ధమునైన వదిలివేయుమని" ఆదేశించిరి. (తఫ్సీర్ కబీర్ ఇమాం రాజి, సంపుటి 8, భాగం 16, పుట 176, తఫ్సీర్ తౌబహ్ అధ్యాయము, ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహరూత్ 2004). ఇంత సూక్ష్మమైన అబద్ధము నుండి దూరముంటూ, సత్యముపై నిలుచునట్టి ఈ ప్రమాణమును నేటి ముస్లింలు కల్గి ఉన్నారా?. మనమీ ప్రమాణాలను కలిగి ఉన్నామా లేదా అని మనము కూడ పరిశీలించుకోవలెను.

మరో కథనములో వారు సల్లల్లాహు అలైహి వసల్లం పెద్ద పాపములను గురించి తెలుపుచు ఇట్లనిరి. అన్యారాధన, తల్లిదండ్రుల పట్ల అవిధేయత పెద్ద పాపములు. మరల కథకుడు ఇట్లనెను. హుజూర్ (స) గోడకు ఒరిగి కూర్చొని ఈ ఉపదేశములిచ్చిరి. అనంతరం లేచి నిటారుగా కూర్చొని మరల ఇట్లనిరి. జాగ్రతగా వినుము. అబద్ధమాడుట, అసత్య సాక్ష్యమిచ్చుట. హుజూర్ (స) ఈ విషయమును అనేక సార్లు తెల్పిరి. తెల్పుతూనే ఉండిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇకపై మౌనము పాటించినచో బాగుండునని మేము భావించితిమి.

(సహీ బుఖారి, కితాబుల్ అదబ్, బాబ్ ఉఖూకుల్ వాలిదైన్ మిన్ కబాయిరి, హదీస్ 5976).

మనము వారి సద్గుణములను సహనం, ఓర్పు రూపంలో ఎంటి ప్రామాణికములో ఉన్నవో కూడ తిలకించవచ్చును. ఒక గ్రామీణుడు మస్జీద్‌లో మూత్ర విసర్జన చేయుచుండెను. అతన్ని నివారించుటకు ప్రజలు పరుగెత్తిరి. వారిట్లనిరి. అతన్ని విడిచిపెట్టండి. అతను మూత్ర విసర్జన చేసిన చోట నీళ్ళ పోయండి. మరల వారు (స) ఇట్లనిరి. మీరు ప్రజలకు సౌకర్యవంతముగా వ్యవహరించుటకు సృష్టించబడ్డారు కాని అసౌకర్యం కల్పించుటకు కాదు. అందుకు ఆ గ్రామీణుడు జీవితమంతయుఆం హజ్రత్ సల్లల్లాహు వసల్లంనకు ఋణపడి ఉండెను.

(సునన్ తిర్మిజి, అబువాబ్ త్తహారత్, బాబ్ మా జాఅ ఫిల్ బౌలియసీబుల్ అర్జ, హదీస్ 147)

నేడు ముసల్మాను దేశాధికారులు, ఉలమాలు, వివిధ వర్గాల వారు ప్రపంచములో అసౌకర్యములను కల్పించుటకు పోటాపోటి పడుచున్నారు. చిన్న విషయంలోను సౌలభ్యతను చేకూర్చడం లేదు, పెద్ద విషయాలలోను సౌలభ్యతను చేకూర్చడం లేదనిపిస్తుంది. మరో సందర్భమున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీవు మంచి చేయుచున్నవా లేదా చేయుచున్నవా తెలుసుకోదలచినచో నీ పొరుగునున్న వ్యక్తులు నీ గురించి ఏ అభిప్రాయము కలిగివున్నారో తెలుసుకొనుము. (సునన్ ఇబ్నే మాజ, కితాబుల్ జహద్, బాబ్‌స్సనహుల్ హసన్ హదీస్ 4222) అలాగే అధికారులకు ఇట్లు సూచించారు. మీరు తమను తాము జాతి సేవకులుగా భావించినప్పుడే మీలో గల ఉన్నత లక్షణాలు బహిర్గతమగును. కావున తమ శక్తి సామర్థ్యములను మొత్తం వినియోగించుచు ప్రజలకు సేవ చేయుము. (కజ్‌జూలే ఆమాల్, సంపుటి 6, పుట 710, హదీస్ 17517, ప్రచురణ మోసతు రిసాలత్ మెహరూత్ 1885). మన నాయకులలో, అధికారులలో ఈ ప్రమాణములు ఎక్కడ కనిపించుచున్నవి?. అందుకే మన జమాఅత్ పదవి దారులు ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను.

ఆ తరువాత కాలంలో వారు (స) సర్వాధికారులుగా ఉన్నప్పుడు, అరబ్ దేశాలన్నింటిపై ఆధిపత్యం సాధించిన తరువాత వారి ప్రామాణికపు స్థితిని మనం ఈ రూపంలో చూడవచ్చును. మక్కా విజయము సందర్భమున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ప్రవర్తనలను ప్రదర్శించిరి. శత్రువులను క్షమించివేసిరి. పదే పదే ఇబ్బందులకు గురి చేసిని ప్రాణ శత్రువులను కూడ వారు క్షమించి వేసిరి. ఈ బహిరంగ క్షమాపణ వలన ప్రభావితులైన అనేకులు ఇస్లాంను స్వీకరించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ప్రవర్తనలను, ఉన్నత ప్రామాణికాలను తెల్పుచూ ఒకచోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు ప్రస్తావించిరి.

" ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుద్దేశించి అల్లాహ్ తాలా ఇట్లనెను. **వ ఇన్నక లఅలా ఖుల్కిన్ అజీం** (ఖలమ్: 5) అనగా నీవు గొప్ప ప్రవర్తనలను కలిగి ఉన్నావు. ఈ వివరణ ప్రకారం దీని భావమేమనగా, ప్రవర్తనలన్నియు అనగా దానధర్మ గుణాలు, ధైర్యము, న్యాయము, కరుణ, ఉపకారము సత్యము, సాహసము మొ॥నవి అన్ని నీలో పొందపర్చబడినవి. మొత్తానికి మానవుని హృదయంలో గల ప్రవర్తనలన్నియు అనగా గౌరవం, బిడియం, న్యాసం, సంతోషం, పౌరుషం, స్థిరత్వం, క్షమాగుణం, కృషి, సమానత్వం, గుణగణాలు అనగా సానుభూతి, దానధర్మ గుణాలు, ధైర్యము, న్యాయము, కరుణ, ఉపకారము సత్యము, సాహసం ఇవన్నియు సహజంగా వివేకం, విజ్ఞతల సలహాలతో తమ తమ సమయానుకూలముగా బహిర్గతమైనప్పుడు అవి ప్రవర్తనలు అని పిలువబడును. ఈ ప్రవర్తనలన్నియు మానవుని సహజ స్థితులు. సహజ ఉద్రేకములు. సమయాను కూలముగా బహిర్గతమైన వీటిని ఉద్దేశపూర్వకముగా ఉపయోగించినప్పుడే వాటిని ప్రవర్తనలు అందురు. " (ఇస్లాం ఉసూల్‌కి ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 333) వీటిని అలవాటుగా కాకుండా పుణ్యకార్యపు ఉద్దేశముతో ఆచరించుటకు ప్రయత్నించవలెను. కొన్ని సందర్భాలలో శిక్షించవలసి ఉండును. అలాంటప్పుడు పుణ్యఫలము లభించునట్లు శిక్షించవలెను.

గొప్ప ప్రవర్తనలు ప్రదర్శించు వివిధ స్థితులను ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. " ఉన్నత లక్షణాలు రెండు స్థితులలో బహిర్గతమగును. ఒకటి కష్టము మరియు సమయములో మరొకటి సుఖము మరియు అనుగ్రహపు కాలములో. కష్టము మరిము పరీక్షా సమయంలో సహనం, ఓర్పును ప్రదర్శించినచో అట్టి వ్యక్తి గొప్ప ప్రవర్తనలు గల వారిగా గుర్తింపబడును. సుఖము మరియు అనుగ్రహ కాలములో వినయమును, న్యాయమును అనుసరించు వారిని కూడ ఉన్నత లక్షణాలు గలవారిగా పేర్కొందురు. ఈ రెండు స్థితిగతులు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో ప్రకాశించే సూర్యుని వలే వెలుగొందాయి. నేను ముందుగా తెల్పినట్లు మక్కా విజయ సందర్భములో వారు (స) తమ ప్రాణ శత్రువులను కూడ క్షమించివేసిరి."

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. " మానవుని సద్గుణములు ఎల్లప్పుడు రెండు రూపాలలో బహిర్గతమగును.

ఒకటి కష్టకాలములో మరొకటి సుఖకాలములో. ఒకే స్థితి ఉండి, రెండవ స్థితి లేనిచో ప్రవర్తనలు తెలియవు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవర్తనలను అల్లాహ్ తాలా సంపూర్ణము చేయదలచి నందులకే వారు మాక్కలో కొంత కాలము, మదీనాలో కొంత కాలము జీవితము గడిపిరి. మక్కాలోని పెద్ద పెద్ద శత్రువులు బాధించినప్పుడు సహనమును ప్రదర్శించిరి. వారు అతి కఠినముగా ప్రవర్తించినను వారితో ఎంతో ఓర్పు, నిర్మలత్వముతో వ్యవహరించిరి. అల్లాహ్ తాలా తరపున వచ్చిన సందేశమును అందించుటలో ఎలాంటి నిర్లక్ష్యము వహించలేదు. వారికి మదీనాలో అధికారము లభించినప్పుడు ఆ శత్రువులే బంధించి ప్రవేశపెట్టబడగా వారిలోని అధికులను క్షమించి వేసిరి. అధికారము ఉన్నా కూడ ప్రతికారం తీర్చుకోలేదు."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 195, 196. ఎడిషన్ 1985 ప్రచురణ ఇంగ్లాండ్)

మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవర్తనలను గూర్చి తెల్పుచూ వారు (అ) ఇట్లనిరి.

"ఈ విషయాలను ఎంతో శ్రద్ధతో ఆలకించవలెను. నేను అనేకులను చూశాను. ఎంతో క్షణ్ణంగా పరిశీలన చేశాను. కొందరు దానధర్మాలు చేస్తుంటారు. కాని దానికి తోడు కోపంను ప్రదర్శిస్తుంటారు. అసంతృప్తిని చూపుతుంటారు. (కొందరు దాతలను మనము చూస్తుంటాము. కాని వారికి వెంటనే కోపము వస్తుంది. చిన్న చిన్న విషయాలకే వారు కోపగించుకుంటారు. ఎవరికైన ఏదైన ఇచ్చినచో గొప్పలు చెప్పుకుంటారు. అయిష్టతను ప్రదర్శిస్తుంటారు.) మరల ఇట్లనిరి. కొందరు సున్నితత్వంను కల్గిన వారు ఉంటారు కాని వారు పిసినారితనంను చూపుతుంటారు. కొందరికి కోపం వచ్చినప్పుడు కర్రలతో కొట్టుచూ రక్తాలు చిందిస్తుంటారు. వారిని గాయ పర్చుతుంటారు. కాని వారిలో నిగ్రహం, విధేయత ఏ మాత్రం కనిపించదు. మరి కొందరిలో నిగ్రహం, విధేయత ఉంటుంది. కాని వారిలో ధైర్యం ఉండదు. ......" ( వినయం, విధేయత ఉంటాయి కాని ధైర్యం వారిలో ఉండవు. ఏదేని సమస్య ఎదురైనచో వెంటనే పిరికితనంను చూపుతుంటారు. ) ప్రతి మానవుడు సుగుణాలన్నింటిని కల్గి ఉండడు. ఇది వాస్తవమే అయినప్పటికి వాటిని పొందకుండా లేదు. " మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి తెల్పుచూ వారిట్లు అనిరి. ఆ ప్రవర్తనలన్నింటిలో పరిపూర్ణతను కల్గిన వారు ఎవరైన ఉన్నారంటే వారు కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే. అందుకోసమే వారిని గూర్చి **ఇన్నక లఅలా ఖుల్కిన్ అజీం** అని పేర్కొనడం జరిగింది.

(సేకరణ: మల్ఫూజాత్, సంపుటి 132-133, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మొత్తానికి వారు (స) కష్టకాలములో కూడ ఉన్నత సుగుణాలను ప్రదర్శించిరి. వారు పాటించిన సహనంను చూసి ప్రపంచమే ఆశ్చర్యపోయినది. వారికి అరబ్ దేశాలపై పూర్తి ఆధిపత్యం లభించింది. అయినా కూడ వారు నేను దౌర్జన్యం చేసినవారందరిని క్షమించివేసానని ప్రకటించిరి. ఈ సుగుణాల ఉన్నత ప్రామాణికాలనే ఒక స్వచ్ఛమైన ముసల్మాను మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించే ప్రతి ఒక్కరు తమ ముందుంచుకోవాలి. వాటిని ఆచరించి చూపాలి. ఈ విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఏ విధముగా మార్గదర్శనము చేశారో చూద్దాం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవర్తనలను గూర్చి తెల్పుచు ఒక సందర్భమున ఇట్లనిరి. ఈ గొప్ప ప్రవర్తనలు ఎంత మధురముగా ఉండెననగా ప్రజలు ముగ్ధులైరి. ఒక మహిమ చూపెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలనుద్దేశించి ఇట్లనిరి. ఈ సున్నత్‌ను మీరు అనుసరించదలచినచో మంచి ప్రవర్తనలను అలవర్చుకోగలరు. ప్రతి గుణము సమయ సందర్భమును బట్టి వినియోగించుము. అప్పుడు మీరు కూడ మహిమాన్వితులు కావచ్చును.

మరల వారిట్లనిరి. "మహిమల గురించి ప్రజలు ఏదో ఒక విధముగా సాకులు చెప్పి విడిచిపెడుతారు. కాని ప్రవర్తనలు ఎటువంటి మహిమ అనగా ఎవరు వాటిని నిరాకరించలేరు. అందుకే మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అన్నిటికంటే పెద్ద మహిమ ప్రవర్తనల, శక్తి నిరూపణలను ఇవ్వడం జరిగింది. అనగా ఇన్నక లఅలా ఖుల్కిన్ అజీం. వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లా అలైహి వసల్లంనకు అనుగ్రహించిన మహిమలు, శక్తి ప్రదర్శనలు ఇతర ప్రవక్తలందరి మహిమల కంటే గొప్పగా ఉండడమే గాకా వారు (స) ప్రవర్తనల మహిమలో మొదటి స్థానములో ఉండిరి. చరిత్రలో ఇందుకు సాటి కనిపించదు, ఎక్కడా లేదు. ఇంకా ఇట్లనిరి. దుష్ప్రవర్తనలను వీడి సత్ప్రవర్తనలను అలవర్చుకొన్న వ్యక్తికి అదే మహిమ అగును. ఉదా॥ అతి కోపిష్టి, కఠిన మనష్కుడు దురలవాట్లను వీడి కరుణ, క్షమాగుణమును అలవర్చుకున్నచో లేదా లోభితనమును వీడి దానము వినమ్రతను అలవర్చుకున్నచో, స్వార్థంను వీడి సానుభూతిని ఎంచుకున్నచో నిశ్చయముగా ఇది చమత్కారమగును. అదే విధముగా స్వలాభంను, స్వపేక్షను వీడి వినయమును, విశాల దృక్పథంను అలవర్చుకున్నచో ఈ విశాల దృక్పథం కూడ ఒక మహిగా నిలుచును."

మరల ఇట్లనిరి: "మహిమాన్వితుడు కావాలని మీలో ఎవరు ఆశించరు. ప్రతి ఒక్కరు కావాలనే అశించెదరని నాకు తెలుసు. కావున ఇది స్థిరమైన, సజీవమైన మహిమ అనబడును. మానవుడు తమ స్థితిగతులను చక్కదిద్దుకోవలెను. ఎందుకనగా దీని ప్రభావితము అంతము కాకపోవడమే గాకా, దీని లాభము సుదూర ప్రాంతాల వరకు చేర్చు మహిమ ఇది. అందుకే ఒక విశ్వాసికి తన సృష్టికర్త ముందు మరియు అతని ప్రాణకోటి ముందు మహిమాన్వితుడు కావలెను. దుర్మార్గులలో అనేకులు ఏలాంటి మహిమలను నమ్మరు, అయినా కూడ వారు ప్రవర్తనలను చూచి తల దించుకుంటారు. అంగీకారము తప్ప మరే దారి వారికి కనిపించదు. ప్రవర్తనల మహిమను చూసిన తరువాతనే సత్య ధర్మమును స్వీకరించినట్లు అనేకుల జీవిత చరిత్రను చూసినచో మీకు అర్థమవును."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 141-142, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

సాధారణముగా ప్రపంచీకులు కూడ ప్రవర్తనలను ప్రదర్శిస్తుంటారు. కాని నిజమైన ప్రవర్తనలను వారు కేవలం నామ మాత్రముగా, తమను తాము గొప్పవారని పించుకోవడం కోసం ప్రదర్శిస్తుంటారు. వారికి ప్రయోజనం చేకూరని చోట కూడ వారు కొన్నిసార్లు ప్రవర్తనలను ప్రదర్శిస్తుంటారు. కాని వారి మనస్సులో మాత్రం అందుకు భిన్నమైన ఆలోచనలు ఉండును. లేదా కొన్ని సందర్భాలలో వారి పై అధికారుల ముందుగాని, ధనవంతుల ముందుగాని, తమలో ఉన్నత ప్రవర్తనలు ఉన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. వాస్తవానికి వారు చాలా చెడ్డవారు. దీనిని వారి బలహీనత అందురు. భయం వలన లేకా పిరికితనం వలన వారు ఇలా ప్రవర్తిస్తుంటారు. మరల వారిట్లు తెల్పిరి. ఇది ఇస్లాం బోధన కాదు. ఎందుకనగా ఇస్లాం వీటిని ఉత్తమ సుగుణాలుగా వర్ణించడం లేదు. వాస్తవానికి ఉన్నత ప్రవర్తనలు హృదయంతో అనుబంధమై ఉండును. ఒకవేళ సానుభూతి చూపినచో మనస్ఫూర్తిగా చూపెదరు. మరే విధమైన ప్రవర్తనను ప్రదర్శించినను మనస్ఫూర్తిగా ప్రదర్శించెదరు.

కావున ఈ విషయాన్ని తెల్పుచు మరొక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: "ప్రవర్తనలు రెండు రకాలు. ఒక దానిని నేటి అధునిక విద్యావంతులు ప్రవేశ పెట్టుతారు. భేటి మొదలగు సందర్భములలో నోటితో అవునని తల ఊపుతారు. కాని హృదయములో దాంబికము, కపటముండును. ఈ ప్రవర్తనలు పవిత్ర ఖుర్‌ఆన్‌నకు విరుద్ధమైనవి.

రెండవ ప్రవర్తన నిజమైన సానుభూతిని చూపుట. హృదయములో దాంబికము, కపటముండకూడదు. అల్లాహ్ తాలా ఇట్లనెను. **ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ కుర్బా** (అన్నహల్ :91) ఇవి సంపూర్ణ పద్ధతులు. (న్యాయము చేయండి, న్యాయమును పాటించండి. వాస్తవమును ప్రస్తావించండి. ఉపకారము చేయవలసిన

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

అవసరమున్నచోట ఉపకారము చేయండి. దీనిని మించి తల్లి బిడ్డతో లేదా సమీప బంధువు వ్యవహరించినట్లు వ్యవహరించగలరు.) ఇది సంపూర్ణ పద్ధతి. ప్రతి సంపూర్ణ పద్ధతి. మార్గదర్శనము దైవ శాసనములో గలదు. దానిని పెడచెవిన పెట్టిన వారు ఎక్కడకూడ మార్గదర్శనము పొందరు. మంచి బోధన ప్రభావితమగుటకు మనోశుద్ధిని ఆశిస్తుంది. దాని నుండి దూరమున్న వారిని మీరు క్షుణ్ణముగా పరిశీలించి చూసినచో వారిలో మలినము తప్పక కనిపించును.”

(మల్ఫూజాత్ సంపుటి6, పుట 200, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున ఇందుకోసం మనోశుద్ధి చాలా ముఖ్యం. తమను తాము దైవప్రీతికి అనుగుణముగా మలుచుకొనుటకు అతని ఆదేశాలకనుగుణముగా అనుసరించుటకు ఈ శుద్ధి తప్పక జరుగవలెను. మరల ఇట్లనిరి: “ జీవితంపై ఎలాంటి నమ్మకం లేదు. నమాజ్‌లలో, స్వచ్ఛతలో, శుభ్రతలో ప్రగతిని సాధించుము.” (మల్ఫూజాత్ సంపుటి6, పుట 200, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్). మీ ఆరాధనలను మీరు భక్తిపారవశ్యముగా మలచుకొనుము. మీ స్వచ్ఛత ప్రామాణికమును పెంచుకొనుము. మీ ప్రతి మాట సత్యవంతమైనదై ఉండాలి. సత్కార్యములనగా ఏమిటి? అని కొందరు ప్రశ్నిస్తుంటారు. కేవలం బాహ్యముగా సల్పు నమాజ్‌లు, ఆరాధనలనే సత్కార్యములందురని కొందరు భావిస్తుంటారు. లేదా సహజమైన కొన్ని లక్షణాలను ప్రదర్శించడమునే సత్కార్యములుగా కొందరు భావించెదరు. కాని చాలా అవశ్యకత ఉన్నటువంటి ప్రాథమిక సుగుణాలను మాత్రం వీరు ఏ మాత్రం పట్టించుకోరు. ఈ విషయంను ఎంతో సుందరముగా వర్ణిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“ ప్రవర్తనలు ఇతర పుణ్యములకు తాళం చెవి. ప్రవర్తనలను చక్కదిద్దుకొని వారు క్రమేణా దుష్టులైపోతారు. ప్రపంచములో ప్రతి వస్తువు ఉపయోగపడునని నా నమ్మకము. విషము, మలినము కూడ పనికి వచ్చును. తుదకు ఇస్తరాకిన్యా అను విషము కూడ పనికి వచ్చును. ఎముకలను దృఢపర్చును. కాని సద్గుణములను అలవర్చుకొని ఇతరులకు లాభదాయక ఉనికిగా మారని ఏ వ్యక్తి కూడ ఏ విధముగా పనికి రాడు.”

మరల ఇట్లనిరి: అశుద్ధిపరుడు జంతువుల కన్న హీనుడు అనబడును. ఎందుకనగా వాటి చర్మము మరియు ఎముకలు కూడ పనికి వచ్చును. ఈ స్థితికి చేరుకున్న తరువాతయే మానవుడు **బల్‌హుం అజల్** (అరాఫ్:180)కు అనుగుణముగా పరివర్తనం చెందును. (చాలా దిగజారిన వ్యక్తిగా మారును.) అందుకే ప్రవర్తనలను సవరించుకొనుట చాలా ముఖ్యము. ఎందుకనగా పుణ్యములకు ప్రవర్తనలే తల్లివంటిది.”

(మల్ఫూజాత్ సంపుటి2, పుట 76, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ప్రవర్తనలను చక్కదిద్దు కున్నప్పుడే ఇతర సత్కార్యములను ఆచరించు భాగ్యము లభించును. దైనందిక జీవితంలో ఈ ప్రవర్తనలు ఏవిధమైన ప్రభావాన్ని చూపుతాయి అనే విషయాన్ని తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: “ కొందరు యాచకున్ని చూసి కోపగించు కొనుటకు అలవాటు పడిపోతారు. మౌల్వీ లక్షణమున్నచో దానము చేసే బదులు భిక్షాటన గురించి భాషనము చేయడం మొదలు పెడతారు. తమ మౌల్వీయ్యత్ ప్రభావము ప్రదర్శించుటకు ఎదుటి వ్యక్తిని సోమరి అనే కఠిన పదాలను కూడ వాడుతారు. బాధాకరమైన విషయమేమనగా, వారు ఆలోచించరు, వివేకంను ప్రదర్శించరు. ఇవి ఒక సహృదయమును కల్గినటువంటి స్వచ్ఛమైన మానవుడికి మాత్రమే లభించును. యాచకుడు ఆరోగ్యవంతునిగా ఉండి యాచించినచో అతడే పాపుడగునని కూడ అలోచించరు. అతనికి ఏమైనా దానము చేసినచో అది పాపము అనబడదు. హదీస్‌లో **లౌ అతాకా రాకిబన్** అను పదములు గలవు. అనగా యాచకుడు వాహనంపై వచ్చినను అతనికి కూడ ఏదైనా దానము చేయవలెను. పవిత్ర ఖుర్ఆన్‌లో **వ అమ్మ సాయిలా ఫలా తన్‌హర్.** (అజ్జుహా: 11) అనగా యాచకున్ని నీవు గద్దించకుము అని గలదు. ఇందులో ఫలాన యాచకున్ని గద్దించకూడదని ఎక్కడా బోధించలేదు. మొత్తానికి యాచకున్ని గద్దించకూడదనే విషయాన్ని గుర్తుంచుకొనుము. ఎందుకనగా దీని ద్వారా అనేక రకాల దుష్ప్రవర్తనకు బీజము పడును. యాచకున్ని తొందరగా కోపగించుకోక పోవడమే సద్గుణమనబడును. మిమ్ములను పుణ్యము నుండి దూరముంచి, దుష్టత్వమునకు వారసులుగా చేయాలనేది షైతాన్ కోరిక.”

మరల వారిట్లు తెల్పిరి: “ ఒక సత్కార్యము చేసినచో మరొక సత్కార్యమునకు బీజము పడును. అదే విధముగా ఒక చెడు మరొక చెడుకు బీజము వేయును. ఏ విధముగానైతే ఒక వస్తువు మరొక వస్తువును ఆకర్శిస్తుందో, అదే విధముగా అల్లాహ్ తాలా ఈ ఆకర్శణ గుణమును అన్నింటిలో కల్పించెను. కావున ఎప్పుడైతే యాచకునితో దుర్గుణముతో వ్యవహరించెదవో అప్పుడు నీవు సద్గుణమును దానం చేసిన వాడవగుదువు. తద్వారా కుంచితభావం దూరమై ఇతర పుణ్యకార్యములను ఆచరించెదవు. ఫలితముగా అతనికి కొంతైనా దానం చేయుదువు.”

(మల్ఫూజాత్ సంపుటి2, పుట 75-76, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

తల్లిదండ్రులు అహ్మదీయులు కానిచో లేదా వ్యతిరేకించుచున్నచో వారితో ఎలా వ్యవహరించవలెనని మన సమాజంలో ప్రశ్న ఎదరవును. షేక్ అబ్దుర్రహ్మాన్ ఖాదియాన్ గారికి వారి తండ్రి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలుసుకొని ఇట్లు ఉపదేశించిరి: “ వారి కొరకు దుఆ చేయుము. అన్ని రకాలుగా సాధ్యమైనంత వరకు వారిని సంతోషపెట్టుటకు ప్రయత్నించాలి. గతములో కన్న వెయ్యి రెట్లు ఎక్కువగా ఉత్తమముగా వ్యవహరించుచు వారిని ఇస్లాం సత్యతను అంగీకరించునట్లు చేయవలెను. (ఎందుకనగా వారు ముస్లింలు కారు. కనుక వారు ఇస్లాం సత్యమును అంగీకరించేటట్లు వారికి తమ ఆదర్శమును చూపుము.) ఎందుకనగా ప్రవర్తనల మహిమకు మరే విధమైన మహిమ సమానము కాదు. స్వచ్ఛమైన ఇస్లాం ప్రామాణికము ఏమనగా, వాటి ద్వారా మానవుడు ఉన్నత ప్రవర్తనలను అలవర్చుకోవచ్చు. అలా వారు ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా నిలుచెదరు. బహుశా అల్లాహ్ తాలా నీ ద్వారా వారి హృదయములో ఇస్లాం ప్రేమ పుట్టించవచ్చును. తల్లిదండ్రులకు సేవలందించకూడదని ఇస్లాం బోధించదు. ధర్మమునకు ఆటంకముగా ఏర్పడని ప్రాపంచిక విషయములో పూర్తిగా వారి పట్ల విధేయత వహించవలెను. మనస్ఫూర్తిగా వారికి సేవలందించుము.”

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 175, అనుబంధము 1, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఒక సందర్భమున వారిట్లనిరి. ప్రవర్తనలే మానవునిలో పశువులలో తేడాను చూపించును. ఈ విషయమును విశదీకరిస్తూ వారిట్లు తెల్పిరి. “ ముందుగా జంతువులు స్థితులలో, సంఖ్యలో తేడా చూపవు. తమ ముందున్న దానిని, తమ కంటికి కనివిందు చేసిన వాటిని అవి ఆరగిస్తూనే ఉంటాయి. ఏ విధముగానైతే కుక్క అధికముగా ఆరగించి తుదకు వాంతి చేసుకొనును.” ( ఎలాంటి స్థితిని అవలంభించాలి, ఏ విధముగా నడుచుకోవాలని, ఎలా వ్యవహరించాలి అనే విజ్ఞత వాటికి ఉండదు. వాటిని వేరుచేసి చూపలేవు. ఇక్కడ కుక్కను ఉదాహరించడం జరిగింది. దానికి ఎంత తినాలి అనే విషయం

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అహ్మద్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

తెలియదు. అందుకే అది తినడం ప్రారంభించినచో తింటూనే ఉంటుంది. చివరికి అది వాంతి చేసుకుంటుంది. మేము కూడ ఇక్కడ కొందరి పరిస్థితి ఇటులనే ఉన్నట్లుగా చూశాము. ఆశకు హద్దు ఉండదు. అది భోజనమైనను, ఇతరుల సొత్తు అయినను ధర్మ బద్ధమైనదా? కాదా? అని ఆలోచించకుండానే ఆరగించడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. )

మరల ఇట్లనిరి: రెండవ విషయమేమనగా, సక్రమముగా అక్రమముగా తినుటలో పశువులు వ్యత్యాసం చూపవు. ( కొందరి పరిస్థితి కూడ ఇలాగే ఉంటుంది. ఎలాంటి పరిస్థితులలో ఉండాలి, ఏ విధముగా ఉండాలి, ధర్మము ఏమి చెబుతుంది, ఎంత వరకు సంపాదించుటకు, తినుటకు అనుమతినిస్తుంది అనే విషయాలు వారికి తెలియవు.వారు కేవలం తమ జేబులు నింపుకొనుటకు, తమ బండగారములు నింపుకొనుటకు ప్రయత్నిస్తూనే ఉంటారు. కాని వారికి ఒక అంచనా అనేది ఉండాలి. అంతేగాకా ధర్మబద్ధత, అధర్మము అనే తేడాను జంతువులు పసిగట్టలేవు.) మరల ఇట్లనిరి. " ఇది పొరుగు వారి పంట, నేను ఇందులోకి వెళ్ళకూడదని ఏ ఎద్దు ఆలోచించదు. (ఎద్దును విడిచి పెట్టినచో అది ఇది మన పంటచేను, ఇది ఇతరుల పంట చేను అని ఏ మాత్రం ఆలోచించదు. తమ పంటచేనుకు కంచె వేయనిచో అది ఇతరుల పంటచేనులోకి కూడ వెళ్ళును. దానికి ఇది మనది, అది ఇతరులది అనే జ్ఞానం లేదు.) అదే విధముగా అన్ని రకాల పంటలను కూడ అది మేస్తూనే ఉండును. అదే విధముగా ప్రవర్తనల సూత్రములును లెక్కచేయని వాడు మానవుడే కాదు. పరిశుద్ధత, పవిత్రత స్థితి ఎంతగా దిగజారుననగా అరబ్ దేశాలలో మృత కుక్కలను కూడ సేకరించేవారు." (నేడు కూడ కొన్ని చోట్ల ఇలా సేకరిస్తూనే ఉన్నారు. ) మరల ఇట్లనిరి: " అనాథల ధనమును అక్రమముగా తినుటకు ఏ మాత్రం సంకోచించరు. అనాథల గడ్డిని తీసుకొని వెళ్ళి ఆవు ముందు పెట్టినచో అది ఎలాంటి సంకోచం లేకుండా దానిని ఆరగించును. ఇలాంటి పరిస్థితియే వారిది. అందుకే వారు **వన్నారు మస్వన్‌లహుం** (ముహమ్మద్:13) నకు అనుగుణముగా ఉండెదరు. అనగా వారి స్థావరం నరకమే అగును." ( అక్రమ పద్ధతిలో తినిన వారు నరకవాసులగుదురు.) మొత్తానికి రెండు కోణములు గలవని గుర్తుంచుకోగలరు. ఒకటి దైవ వైభవము. దానికి విరుద్ధముగా నున్నది ప్రవర్తనలకు విరుద్ధముగా ఉండును. రెండవది ప్రజల పట్ల సానుభూతి. ఇందుకు వ్యతిరేకముగా వ్యవహరించు వ్యక్తి కూడ ప్రవర్తనలకు విరుద్ధముగా వ్యవహరించును. (అల్లాహ్ హక్కులను చెల్లించని వారు, అతని వైభవమును నమ్మనివారు, అతన్ని ఆరాధించనివారు, అతని మాటల పట్ల శ్రద్ధ వహించని వారు, అతని ప్రీతి పొందుటకు ప్రయత్నించని వారు ప్రవర్తనలకు విరుద్ధముగా ఉన్నారు. ప్రజల హక్కులు చెల్లించని వారు, అక్రమముగా ప్రజల ధనమును తినువారు, వారికి నష్టమును చేకూర్చుటకు ప్రయత్నించువారు లేదా మరో రకముగా చెడుగా ప్రవర్తించేవారు కూడ ప్రవర్తనలకు విరుద్ధముగా ఉన్నవారే.) విచారమేమనగా! మానవుని జీవిత అసలు ఉద్దేశము గురించి ఆలోచించేవారు చాలా తక్కువగా ఉన్నారు."

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 78,79, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

మరో దుష్టత్వము గర్వము, ఇది పుణ్యముల నుండి దూరము చేయడమే కాకుండా అల్లాహ్ ఆగ్రహానికి గురి చేయును. వారు (అ) ఇట్లనిరి. " సజ్జనులు బోధిస్తుంటారు. మానవునిలో చెడు ప్రవర్తనల భూతములు చాలా ఉన్నవి. ఇవి వెలువడడం మొదలైనచో వెలువడుచూనే ఉండును. కాని అన్నింటికంటే చివరి భూతం గర్వము. ఈ లక్షణము ఉన్నవారు అల్లాహ్ తాలా శుభములు, మానవుని నిజమైన ఆరాధనలు, దుఆల నుండి దూరమైపోవుదరు. చాలా మంది తమను తాము వినమ్రులని భావించుకుంటారు. కాని వారిలో కూడ ఏదో ఒక రకమైన గర్వము ఉండును. కనుక అతి సూక్ష్మమైన గర్వపు మార్గల నుండి దూరముండవలెను. కొన్ని సార్లు ఆస్థి వలన గర్వము ఏర్పడును. గర్వితుడైన ధనికుడు ఇతరులను బిచ్చగాడిగా భావించును. నాకు పోటిగా ఎవరునిలుచును అని తలచును. కొన్నిసార్లు వంశము, జాతి వలన గర్వము ఏర్పడును. నేను గొప్పజాతి వాడను, మరొకడు నీచ జాతివాడని భావించును. కొన్నిసార్లు విద్యవలన కూడ గర్వము ఏర్పడును. ఒకడు తప్పుగా మాట్లాడినచో తక్షణమే అతని తప్పును పట్టుకొని ఇతనికి ఒక్క అక్షరం మాట్లాడరాదని అల్లరి చేయుదురు. సారాంశమేమనగా గర్వము అనేక రకాలుగా ఏర్పడును. ఇవన్నియు మానవున్ని పుణ్యముల నుండి దూరం చేయును. ప్రజలకు లబ్ది చేకూర్చకుండా అడ్డుకొనును. కనుక వీటన్నిటి నుండి దూరముండవలెను."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 402, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లు తెల్పిరి: " ప్రవర్తనల శక్తులను ఎవరికి అనుగ్రహించబడలేదు, కాని వారికి చాలా పుణ్యకార్యములను తలపెట్టు భాగ్యము లభించినది. ప్రవర్తనలను వీడడమే దుష్టత్వం, పాపం. తాను వ్యభిచరించు మహిళ భర్తకు తన వ్యభిచారం వలన ఎంత బాధ కలుగునో వ్యభిచారం చేయు వ్యక్తికి తెలియదు. ఒకవేళ అతడు ఈ బాధను, ఆవేధనను గ్రహించినచో, అతనిలో కొన్ని సద్గుణములు ఉన్నను అతడు ఎన్నడు ఇలాంటి పాపపు పని చేయుటకు సహసించడు. అంతేగాకా ఆ దుర్మార్గుడికి ఈ వ్యభిచారం వలన ఏర్పడే భయంకర పరిస్థితుల అవగాహన ఉన్నచో అతడు ఇలాంటి తుచ్ఛ పనుల నుండి తప్పుకొనును. ఒక వ్యక్తి దొంగతనం చేయుటకు ఒకరి ఇంట్లోకి దూరినచో ఆ దుష్టునికి, దుర్మార్గునికి కనీసం ఆ ఇంటి వారి కోసం రాత్రి వేళ తినడానికి కొంతైనా వదిలి వెళ్ళాలి అనే ఆలోచనయే కలుగదు కదా!. ఒక పేదవాడు ఎన్నో సంవత్సరాలుగా శ్రమించిన శ్రమనంతయు కొన్ని క్షణాలలోనే సర్వనాశనం చేయును. ఒకవేళ వారి పరిస్థితిని గూర్చి ఆలోచించినచో, అతనిలో సద్గుణములు ఉన్నచో అతడు దొంతనం చేయాలని ఎందుకు పూనుకొనును. రోజు ఏదో ఒక వార్త పత్రికలో హృదయాన్ని చలింపజేసే మరణాలను గూర్చి చదువుతూనే ఉంటాము. ఆభరణాల కోసం ఫలాన వ్యక్తి కుమారుడు హత్య చేయబడ్డాడు, ఫలాన మహిళ హత్య చేయబడింది......... అందుకే ఒక్కసారి ఆలోచించి చూడండి. ఒకవేళ వారి ప్రవర్తనలు చక్కదిద్దబడినచో ఇలాంటి కష్టాలు ఎందుకు వస్తాయి. తనలాంటి మానవునికి కష్టాలు ఎదురైనప్పుడు చలించకపోవడం సాధ్యమగునా?."

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 77, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఈ ప్రవర్తనలు లేనందునే, ఈ ఆలోచన శక్తి లేనందునే, దైవభీతి లేనందునే ఇలాంటి పరిస్థితులు ఎదురవు చున్నాయి. అలా కాకుండా దేవుని భీతి ఉన్నచో, ప్రతి మానవునిలో మానవత్వం ఉన్నచో ఇలాంటి పరిస్థితులు ఉన్నడు ఏర్పడవు.

తమ జమాఅత్‌కు ఉపదేశము చేయుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. " ఒక వ్యక్తి గతంలో తాను ఎలా ఉండెనో, నేడు ఎలా ఉన్నాడో తమ పొరుగు వారికి తమ ప్రవర్తనల ద్వారా మార్పును చూపినచో అతడు ఒక చమత్కారము చూపినవాడగును. దీని ప్రభావం పొరుగువారిపై అధికంగా పడును. మనం ఏమాత్రం అభివృద్ధి చెందినామని మన జమాఅత్‌పై కొందరు విమర్శనలు చేయుదురు. అంతేగాకా మనము కోప గ్రస్థులమని, దుషించువారమని మనపై ఆరోపణలు చేయుచున్నారు. మానవుడు మంచిదనే ఉద్దేశంలో ఈ పరంపరలో చేరి అలా వ్యవహరించినచో అట్టివారికి ఈ చర్య సిగ్గుచేటు కాదా?. ఏ విధముగానైతే ఒక వివేకవంతుడు తన తండ్రికి మంచి పేరు తలపెట్టినట్లుగానే ఈ పరంపరలో బైఅత్‌చేసి చేరువారు కూడ కుమారుని స్థాయిని కల్గి ఉండెదరు. ఆధ్యాత్మిక తండ్రి కుమారులను ఆకాశంపైకి తీసుకవెళ్ళి, (ఏ విధముగానైతే కన్న తండ్రి మానవున్ని భూలోకంనకు తీసుకవచ్చి ఒక బాహ్య జీవితంకు పునాది వేయునో అదే విధముగా ఆధ్యాత్మిక తండ్రా






వారిని ఆకాశంపైకి తీసుకవెళ్ళును.) జీవిత పరమార్థమును బోధించును. కుమారుడు వేశ్యలవద్దకు వెళ్ళి, చెడు ఆటలు ఆడి, మద్యం సేవించి తండ్రికి చెడ్డ పేరు తెచ్చునట్లుగా వ్యవహరించి తన తండ్రికి తలవంపులు తీసుకరావడమను మీలో ఎవరైన ఇష్టపడుదురా?. ఏ వ్యక్తి కూడ ఇలాంటి అలవాట్లను ఇష్టపడడు అనే విషయం నాకు తెలుసు. కాని ఒక చెడు కుమారుడు అలా చేసినచో తండ్రి దూషించకుండ ఉండలేడు. ప్రజలు ఇతడు ఫలాన వ్యక్తి కుమారుడు, ఫలాన చెడు పని చేసినాడు అని చెవులు కోసుకుందురు. అలాంటి దుర్మార్గ కుమారుడు స్వయముగా తన తండ్రికి చెడ్డ పేరు తెచ్చినవాడగును. అదే విధముగా ఒక వ్యక్తి ఒక సంస్థలో చేరినప్పుడు, ఆ సంస్థ గౌరవ మర్యాదలను లెక్కచేయకుండా దానికి వ్యతిరేకముగా వ్యవహరించినచో అతడు స్వయముగా అల్లాహ్ శిక్షకు గురి అగును. ఎందుకనగా అతడు తనను మాత్రమే నాశనం చేసుకోకుండా ఇతరులకు చెడు ఆదర్శమై వారిని పుణ్యము మార్గదర్శనము నుండి దూరము చేయును. కావున మీకు సాధ్యమైనంత వరకు అల్లాహ్‌నే యాచించుము. సర్వ శక్తులను ఉపయోగించి మీరు మీ బలహీనతలను దూరము చేసుకొనుటకు ప్రయత్నించుము. విఫలమైన చోట సత్యము, నమ్మకముతో చేతులు ఎత్తుము. ఎందుకనగా అధిక వినయముతో ఎత్తిన చేతులు ఎన్నడు విఫలము కావు. మా వేలాది దుఆలు ఆమోదించబడినవని మేము అనుభవంతో చెప్పుచున్నాము. ఒక వ్యక్తి మానవ జాతికోసం సానుభూతిని కల్గి లేకపోవడం నిజానికి ఇది కూడ లోభితనమే అనిపించుకొనును. ఒకవేళ నేను ఒక మార్గమును శ్రేష్టమైనదిగా, ప్రయోజనకరమైనదిగా చూసినచో ప్రజలను పిలిచి వారికి ఆ మార్గం గూర్చి తెలుపడం నా బాధ్యత. ఈ మార్గంపై ఎందరు నడుచుకొందురు, ఎందరు నడుచుకోరు అనే విషయాన్ని నేను ఏ మాత్రం పట్టించుకోను. ”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 146-174, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల ఇట్లనిరి: “ మానవుడు శ్రమించనంత వరకు, దుఆలతో సహాయంను ఆర్జించనంత వరకు హృదయంలో ఏర్పడిన భ్రష్టత్వం దూరం కాజాలదు. అందుకే **అల్లాహ్ తాలా ఇన్నల్లాహ లా యుఘైయ్యిరు మా బి ఖౌమిన్ హత్తా యుఘైయ్యిరు మా బి అన్ఫుసికుం** (రఅద్: 12) అనగా ఒక జాతి తమ పై వచ్చే వివిధ రకాల కష్టాలను, ఇబ్బందుల నుండి దూరం ఉండుటకు స్వయముగా ప్రయత్నించనంత వరకు, సహసించనంత వరకు ధైర్యంతో ముందుకు సాగనంత వరకు అల్లాహ్ తాలా ఆ జాతిని వాటి నుండి దూరం చేయడు. ఇది అల్లాహ్ తాలా యొక్క చెరిగిపోని చట్టం. **వలన్ తజిద లి సున్నతిల్లాహి తబ్‌దీలా** (అహజాబ్: 63). కావున మన జమాఅత్ వారైనను, మరెవరైనను తమలో మార్పును కల్గించుటకు స్వయముగా ప్రయత్నిస్తూ, దుఆలతో సహాయంను యాచించినప్పుడే ప్రవర్తనల సంస్కరణ జరుగును. లేనిచో సాధ్యం కాదు.”

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 137, ముద్రణ1985, ప్రచురణ ఇంగ్లాండ్).

మనము ప్రవక్త ఆదర్శమును అనుసరించుచు అన్ని విధాలుగా, అన్ని సందర్భాలలో అన్నిచోట్ల, అన్ని రకాలుగా తమ ప్రవర్తనలను మెరుగుపర్చుకొనుటకు అల్లాహ్ తాలా మనందరిని అనుగ్రహించుగాకా! ప్రపంచమునకు చూపుటకే గాకుండా అల్లాహ్ ప్రీతిని పొందుటకు మన ప్రవర్తనల ప్రమాణములుండవలెను. ప్రజల పట్ల సానుభూతి మన హృదయంలో ఉండవలెను. దైవభీతి ప్రామాణికమును వృద్ధి చేసుకొను వారము కావలెను. మనము ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించితిమి. కనుక మన ఏ పని కూడ ఇస్లాం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, మసీహ్ మౌవూద్‌ను అపనిందకు గురి చేయుటకు కారణము కాకూడదని జాగ్రతపడుతుండాలి. ఇస్లాం అందమైన బోధనలను మనము అందిచే వారము కావలెను. ప్రపంచమును దీనిచే ప్రభావితము చేయవలెను. దీనిని మించి మనము మన ప్రవర్తనల ప్రమాణమును పెంచుకొనుటకు అనుక్షణం ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా ఆస్థానములో మోకరిల్లి దుఆ చేయుచే అల్లాహ్ తాలా సహాయమును పొందువారమగుదుము గాకా!.

నమాజ్‌ల తరువాత నేనొక పరోక్ష జనాజ నమాజ్‌ను చదివించెదను. ఈ జనాజ గౌ॥ షేక్ అబ్దుల్ మజీద్ గారు తండ్రి షేక్ అబ్దుల్ హమీద్ డిఫెన్స్ సొసైటి కాలని, కరాచి వారిది. వీరు ఫిబ్రవరి 15, 2018న 88 సం॥ వయస్సులో పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి కుటుంబములో అహ్మదియ్యత్ వారి తాత (దాద) హజ్రత్ షేక్ నూర్ అహ్మద్ గారి ద్వారా వ్యాపించినది. హజ్రత్ నూర్ అహ్మద్ గారిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ గ్రంథం అంజామే ఆథంలో పేర్కొనబడిన 313 అనుచర వర్గయుల పట్టికలో 242వ సంఖ్యలో షేక్ నూర్ అహ్మద్ జలందర్ గారు ప్రస్తుత వ్యాస్తవ్యులు ముంబాస అని వ్రాసిరి. (అంజామే ఆథం, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 328). షేక్ అబ్దుల్ మజీద్ గారు 1929లో జలందర్‌లో జన్మించిరి. తాలిముల్ ఇస్లాం కళాశాల ఖాదియాన్ నుండి ఎఫ్.ఎస్.సి పూర్తి చేసిన తరువాత లాహౌర్ ప్రభుత్వ కళాశాల నుండి కెమికల్ ఇంజనీర్‌లో ఎం.ఎస్.సి చేసిరి. కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచిరి. 1951 నుండి1953 వరకు ఇక్కడి యు.కే లోని సుర్రే విశ్వవిద్యాలయం నుండి మెటలోజికల్ ఇంజనీరింగ్‌ను పూర్తి చేసిరి. ఆ తరువాత కరాచిలో వారికి జమాఅత్ సేవ చేయు భాగ్యము లభించింది. స్థిరాస్థి కార్యదర్శిగా, సహాయక నిధి ముఖ్యాధికారిగా, కాలని అధికారిగా, కరాచి ఉప అధ్యక్షులుగా సేవలందించే భాగ్యమును పొందిరి. తహరీకే జదీద్ కేంద్రియ కమిటిలో సభ్యులుగా ఉండిరి. వారికి ఒకే కుమార్తే, పేరు సల్మా తారీఖ్, వీరు తారీఖ్ సజ్జాద్ గారి శ్రీమతి. మరియు ఇద్దరు మనుమలు, ఒక మనుమరాలు గలరు.

వారి మనుమడు ఒకరు ఇలా వ్రాసెను: వీరు ఖాదియాన్‌లో దర్వేష్‌లో సాన్నిహిత్యంలో ఉంటూ బాల్యం నుండే అల్లాహ్ తాలా ఒక ప్రత్యేక అనుబంధమును ఏర్పచుకొనిరి. పదవ తరగతిలో ఆంగ్ల విభాగపు పరీక్ష సరిగా వ్రాయలేదని మస్జిద్ వైపు వస్తుండగా వీరికి ఎదురుగా మౌలానా షేర్ అలి గారు దారిలో కలసిరి. వారు మస్జిద్ నుండి వచ్చుచుండిరి. మౌలానా గారు పరీక్ష గురించి తెలుసుకోగా సరిగా వ్రాయలేదని సమాధానం ఇచ్చెను. మౌలానా షేర్ అలి గారు అక్కడే చేతులు ఎత్తి దుఆ చేసిరి. ఆ తరువాత నీవు ఉత్తీర్ణుడవు అవుతావని శుభవార్తను తెలిపెను. వారి దుఆల వలన నేను ప్రతి పరీక్షలో ఉత్తీర్ణుడయ్యేవాడినని తెల్పారని వ్రాసిరి. సుఖము, దుఃఖముతో కూడిన రెండు కాలములను వారు ఎదుర్కొనిరి. ఇక్కడి నుండి వెళ్లిన తరువాత కూడ వారు అనేక ఉద్యోగాలు చేసిరి. జమాఅత్ వ్యతిరేకత వలన మరియు అధికారుల ప్రవర్తనల సరిగా లేనందున వారిని ఉద్యోగంలో నుండి తీసివేసేవారు. ఆ తరువాత వారు వ్యాపారంను ప్రారంభించిరి. వ్యాపారంలో వచ్చిన లాభంను నేను నా ఖర్చుల నిమిత్తమే ఉంచుకొని మిగిలిన ఆధాయమును జమాఅత్‌కు చెల్లించెదనని వాగ్దానం చేసుకొనిరి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు అల్లాహ్ తాలాతో చేసిన వాగ్దానంను జీవిత కాలమంతయు నెరవేర్చినారు. వారు వ్యాపారం చేశారు, కర్మాగారాలను ఏర్పాటు చేశారు. అందులో వచ్చే లాభం మొత్తమును వారు జమాఅత్ కొరకే ఖర్చు చేసేవారు. జమాఅత్ చాలా చందా చెల్లించేవారు. హజ్రత్ నాలుగవ ఉత్తరాధికారి గారు ఎం.టి.ఏ ప్రారంభించిన సమయంలో వీరు వెంటనే ఒక కోటి రూపాయలను చందాగా చెల్లించిరి. అదే విధముగా రష్యాలో ఒక మస్జిద్ నిర్మించాలనే ఆలోచన రావడం జరిగింది. ఈ విషయమై రష్యా నుండి ఒక బృంధం హుజూర్ గారిని కలుసుటకు రాగా హుజూర్ గారు వారితో చర్చించుచుండగానే ఎలాంటి ప్రకటన చేయకముందే షేక్ గారు చాలా పెద్ద మొత్తంను చందాగా ఇచ్చినట్లు హుజూర్ గారికి వారి ప్రైవేట్ సెక్రటరి గారు సమాచారం అందించిరి. అందుకు ఖలీఫతుల్ మసీహుర్రాబె గారు చాలా సంతోషించినట్లుగా హుజూర్ గారి సెక్రటరి షేక్ గారికి తెల్పిరి. అదే విధముగా అక్కడి మురబ్బి గారు ఈ విధముగా వ్రాసిరి. 2010లో దారుజ్జికర్ మరియు మాడల్ టౌన్‌లో మే 28 నాటి దుర్ఘటన సంభవించిన రోజు సెక్రటరి మాల్ గారు ఒక రసీద్‌ను వ్రాయడంను నేను చూసాను. వారు సున్నపై సున్న వ్రాస్తూనే ఉన్నారు. మీరు పొరపాటున ఇలా వ్రాయడం లేదు కదా అని నేను సెక్రటరి మాల్ గారిని ప్రశ్నించగా, అందుకు షేక్ గారు సయ్యదినా బిలాల్ ఫండ్ కోసం కోటి రూపాయలు ఇప్పుడే ఇచ్చివెళ్ళినారు అని సమాధానం ఇచ్చిరి. అదే విధముగా ఖుర్‌ఆన్ మజీద్ ప్రచురణ కోసం కూడ చాలా పెద్ద మొత్తంను చందాగా చెల్లించిరి. కరాచిలో గల అనేక జమాఅత్ ప్రాజెక్టులకు చాలా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం చేసిరి. ఎంతో సాధారణ జీవితంను గడిపేవారు. వారి నడవడిక ద్వారా వీరు రెండు ఫ్యాక్టరీల యజమాని అని అనిపించేది కాదు. ఎందుకనగా వచ్చిన ఆధాయంలో తన ఖర్చుల కోసం తన కుటుంబ ఖర్చుల కోసం తీసుకొని మిగిలిన ఆధాయంను జమాఅత్‌కు ఇచ్చేవారు. ఈ సంపద అంతయు జమాఅత్‌కే అంకితం అని వీలునామ వ్రాసిరి. అల్లాహ్ తాలా వారిని తన కరుణా ప్రపూర్ణతతో సత్కరించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!, వారి మనుమళ్ళకు, మనుమరాలికి, కుమార్తెకు సహనం, ఓర్పును అందించుగాకా!, వారి అడుగుజాడలో నడుపించుగాకా!, (ఆమీన్).

# జుమా ప్రసంగము

"హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అనుహు ఒక చాదర్ కప్పుకొని తన మిగితా ధనము,సామాగ్రి మొత్తం అల్లాహ్ తాలా మార్గములో సమర్పించిరి. కాని అల్లాహ్ తాలా వారికి ప్రసాధించినదేమిటి?, మొత్తం అరబ్‌నకు వారిని రాజుగా చేసెను. వారి ద్వారనే ఇస్లాంనకు పునర్జన్మను ప్రసాదించెను. ధర్మ భ్రష్టులైన అరబ్‌ను మరల వారు జయించి చూపిరి. ఎవరు ఊహించనిది వారికి నొసంగెను. ఈ విధముగా వారి సత్యము, విశ్వసనీయత, వినమ్రత, సానుభూతి ప్రతి ముస్లింనకు ఆదర్శము. అనుచరుల జీవితపు ఉదాహరణ ప్రవక్తలందరిలోని ఏ ప్రవక్త జీవితంలో లభించదు.

ఈ సత్యము విశ్వసనీయత, సానుభూతి చూపువారి ఉదాహరణలు మనకు ఎంత గొప్పగా కనిపించుననగా మానవుడు ఆశ్చర్యపోవును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వారి ప్రేమ దశను మార్చివేయడమే కాకుండా ఆ ప్రేమల ప్రమాణాలను ఉన్నత స్థాయికి చేర్చింది. గతంలో ప్రేమల దిశలు మరోవైపు ఉండేవి. కాని వాటిని కూడ వారు మరోవైపుకు మార్చిరి. దాని ఉదాహరణ ప్రపంచములో ఎక్కడా లభించని విధముగా వాటికి స్థానమును కల్పించిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి అనుచరులలో ఎటువంటి స్పూర్తిని నింపెననగా మరణించే సమయమున కూడ కాబా దేవుని ప్రమాణము మేము సఫలమైనాము , మేము దేవున్ని పొందినాము అని అనసాగిరి. వీరు సత్కార్యములు చేసేవారు. వారిపై దౌర్జన్యములు చేయబడినపుడు తిరిగి దౌర్జన్యమునకు దిగే బదులు త్యాగములు చేసేవారు. మేము అమరులైనాము. లేదా అమరులైనచో మేము స్వర్గములో ప్రవేశిస్తామని నేడు కొన్ని వర్గములు అంటున్నాయి. వారిలా లేకుండిరి. వారు హింసకు వ్యతిరేకముగా యుద్ధము చేసేవారు. హింసను వ్యాపింపజేసే వారు కాదు.

ఈ నమ్మకము కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వలన దినదినము పెరుగుచూనే పోవుచుండెను. అనుచరుల రోజువారి పనులు కూడ ప్రవక్తతో ప్రేమను వ్యక్తపర్చు విధముగా విచిత్ర దృశ్యములను చూపుచుండేవి. ఎలా అవకాశము లభించును. ఎలా ప్రేమను చూపవలెనని వారు ప్రయత్నించేవారు.

ఈ విషయమును విని మీరు చాలా సంతోషించి ఉంటారని ఒకరు ఉబై బిన్ కాబ్‌ను అడిగిరి. అల్లాహ్ తాలా శుభములు, వరములను చూసి గుర్తు చేసుకొని ఆనందపడమని అల్లాహ్ తాలా చెప్పినప్పుడు నేనెందుకు సంతోషించకుండా ఉంటానని వారు సమాధానమిచ్చిరి.

" అనుచరులు ఎంతగా సత్యమును చూపినారనగా కేవలం విగ్రహాధన, అన్యారాధనను వీడడమే కాకుండా ప్రాపంచిక కోరికను కూడ వీడడమే కాకుండా, వాస్తవానికి తమలో ప్రపంచ ఆకాంక్షయే లేకుండా తమ మనస్సును చేసుకొనిరి. వారు దేవున్ని చూడసాగిరి. దైవ మార్గములో వారెంతగా సమర్పితులైనారనగా వారిలోని ప్రతి ఒక్కరిలో ఇబ్రాహీమ్ కనిపించ సాగెను."

అనుచరుల సరియైన స్థాయిని గుర్తించు అనుగ్రహము అల్లాహ్ తాలా మనందరికి కలిగించుగాకా! వారి అడుగుజాడలలో నడుచుచు తమ వినమ్రత, విధేయతను పెంచుకొనుటకు అనుగ్రహించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 09 మార్చి 2018 ( 09 అమాన్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల త్యాగములు, వారి స్థాయి, అంతస్తు, వారికి లభించిన అల్లాహ్ తాలా వరములను ప్రస్తావించుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇట్లనిరి:

"హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అనుహు ఒక చాదర్ కప్పుకొని తన మిగితా ధనము,సామాగ్రి మొత్తం అల్లాహ్ తాలా మార్గములో సమర్పించిరి. కాని అల్లాహ్ తాలా వారికి ప్రసాధించినదేమిటి?, మొత్తం అరబ్‌నకు వారిని రాజుగా చేసెను. వారి ద్వారనే ఇస్లాంనకు పునర్జన్మను ప్రసాదించెను. ధర్మ భ్రష్టులైన అరబ్‌ను మరల వారు జయించి చూపిరి. ఎవరు ఊహించనిది వారికి నొసంగెను. ఈ విధముగా వారి సత్యము, విశ్వసనీయత, వినమ్రత, సానుభూతి ప్రతి ముస్లింనకు ఆదర్శము. అనుచరుల జీవితపు ఉదాహరణ ప్రవక్తలందరిలోని ఏ ప్రవక్త జీవితంలో లభించదు. వాస్తవమేమనగా మానవుడు తమ కోరికలను, ఉద్దేశములను వీడి అల్లాహ్ తాలా ఆస్థానములో రానంత వరకు అతడేమియును పొందకపోవడమే గాక, తనకు తాను నష్టము కలిగించుకొనువాడగును. కాని అతడు సర్వ తుచ్ఛ కోరికలు, ఉద్దేశముల నుండి దూరమై, ఒట్టి చేతులు, పవిత్ర హృదయముతో అల్లాహ్ తాలా ఆస్థానములో హాజరైనచో అల్లాహ్ తాలా అతనికి ప్రసాదించును, అతనికి సహకరించును. కాని మానవుడు మరణించుటకు సిద్ధముగా ఉండుట తప్పనిసరి. అతని మార్గములో అవమానము, మరణమును లెక్క చేయకూడదు. ప్రపంచము నాశనమవును. (ఎవరు ఇందులో శాశ్వతముగా ఉండలేరు.) జీవితమును అల్లాహ్ తాలా కొరకు విడిచిన వానికే జీవితపు ఆనందము లభించును. ఇందుకే అల్లాహ్ తాలా ప్రియుని పట్ల అల్లాహ్ తాలా ప్రపంచములో ఖ్యాతిని వ్యాపింపజేయును. ప్రాపంచికులు ఈ ఖ్యాతి కొరకు వేలాది ప్రయత్నములు చేయుదురు. ఏదో ఒక రకముగా బిరుదు లభించాలని పదవి దారులలో చేరాలని ప్రయత్నింతురు. అల్లాహ్ తాలా కొరకు సర్వము త్యాగము చేయుటకు సిద్దమైన వారికే సకల ప్రాపంచిక గౌరవములు ప్రసాదించబడును. అతనికి ప్రాముఖ్యత, ఆమోదము లభించును. అల్లాహ్ తాలా కొరకు త్యాగము చేయువారికి సర్వము లభించును."

వారు సమావేశంలో కూర్చొని సంభాషించుచుండిరి. మరొకచోట ఉల్లేఖించినబడిన ఉల్లేఖనంలో ఈ విధమైన పదాలు కూడ లభించును. వారు ఇట్లనిరి: " ప్రపంచ ప్రభుత్వముల కొరకు ఎవరైనా కొంచం త్యాగము చేసినను అతనికి ఫలితము లభించును. అల్లాహ్ తాలా కొరకు కోల్పోయిన వ్యక్తికి ఏమియు లభించదా? తాము దైవ మార్గములో సమర్పించిన దానికి ఎన్నో రెట్లు అధికముగా అల్లాహ్‌తో పొందనంత వరకు వారు మరణించరు. అల్లాహ్ తాలా ఎవరి ఋణము ఉంచుకోడు. కాని ఈ విషయములను నమ్మువారు, వీటి వాస్తవమును పొందువారు చాలా తక్కువే ఉన్నారు."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 398-399, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఈ సత్యము విశ్వసనీయత, సానుభూతి చూపువారి ఉదాహరణలు మనకు ఎంత గొప్పగా కనిపించుననగా మానవుడు ఆశ్చర్యపోవును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వారి ప్రేమ దశను మార్చివేయడమే కాకుండా ఆ ప్రేమల ప్రమాణాలను ఉన్నత స్థాయికి చేర్చింది. గతంలో ప్రేమల దిశలు మరోవైపు ఉండేవి. కాని వాటిని కూడ వారు మరోవైపుకు మార్చిరి. దాని ఉదాహరణ ప్రపంచములో ఎక్కడా లభించని విధముగా వాటికి స్థానమును కల్పించిరి. వారి ఈ ఉన్నత స్థాయి అభిమానలను ఎంతో సుందరముగా వర్ణించుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి. వారి ప్రేమ ప్రమాణికము, త్యాగ స్పూర్తిల ఉదాహరణలు గత ప్రవక్తలలోని ఏ ఒక్కరిలో కనిపించవు. అంతేగాకా వారి అనుచరుల విషయము చూసినచో వారి స్థాయి ఎంత తక్కువగా ఉండెననగా, అనుచరుల ప్రత్యర్థిత్వంలో చాలా అధమ స్థాయిలో ఉండెను. ఈ అనుచరులు తమ సర్వ తుచ్ఛ కోరికలను పూర్తి విడిచి వేసిరి. పవిత్ర హృదయముతో, అల్లాహ్ తాలా కొరకు వినమ్రులై అల్లాహ్ ప్రీతిని ఆశించుచు తమ జీవితమును గడిపి ఉండిరి. ఈ పరిస్థితిలో అల్లాహ్ తాలా కూడ నొసంగును. అమితముగా నొసంగును. మనము అనుచరుల జీవితములో ఈ విషయములను పొందవచ్చును.

అనుచరులలో కొందరి సంఘటలను నేనిప్పుడు మీ ముందు ప్రస్తావించెదను. వారే విధముగా తమ మనస్సులను అల్లాహ్ తాలా ఇష్టానుసారము

మలచుకొనిరి. వారెటువంటి ఉదాహరణలు చూపిరి.

అనుచరులైన హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ వీరు ఒక అన్సారి అనుచరులు. వీరు నిండు యవ్వనములోనే అనగా సుమారు 35 సం॥ వయస్సులోనే అమరులైరి. వారి ప్రార్థన, పవిత్ర ఖుర్ఆన్ పఠనములను గురించిన సంఘటనను వివరిస్తూ హజ్రత్ ఆయిషా (ర) ఇట్లనిరి. ఒకరాత్రి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తహజ్జుద్ సమయమున మేల్కొనగా ఆ సమయంలో పవిత్ర ఖుర్ఆన్ పఠన శబ్దము వినిపించ సాగెను. ఇది అబ్బాద్ సర్వమేనా? అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. వారే ఉన్నట్లున్నారని హజ్రత్ ఆయిషా (ర) సమాధానం ఇచ్చిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అల్లాహ్! అబ్బాద్‌ను కరుణించుమని దుఆ చేసిరి.

(సహి బుఖారి, కితాబు షహాదత్, హదీస్ సంఖ్య 2655)

తమ రాత్రులలో పవిత్ర ఖుర్ఆన్ పఠనము చేసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలను ప్రత్యక్షముగా పొందినవారు ఎంతటి అదృష్టవంతులు. వారు రాత్రివేళలో మేల్కొని అల్లాహ్ తను సంతృప్తి పర్చుటకు, అతని దయను పొందుటకు వారు పఠించేవారు.

తమ ఒక స్వప్నము వలన తాను అమరుడనవుతానని హజ్రత్ అబ్బాద్‌కు నమ్మకము కలిగెను. హజ్రత్ అబూ సమీద్ ఖుద్రి (ర) ఇలా తెల్పిరి. హజ్రత్ అబ్బాద్ ఒక సందర్భమున నాతో ఇట్లు తెలిపెను. నేను ఒక స్వప్నమును ఈ విధముగా చూశాను. ఆకాశం పగిలిపోయింది, నేను అందులో ప్రవేశించాను. ఆ తరువాత అది కలుసుకుంది. అనగా మరల యధాస్థితికి చేరుకుంది. ఆ స్వప్నము వలన వారు పదే పదే ఇలా అనేవారు. అల్లాహ్ తాలా నాకు అమరత్వంను కల్పించుననే నమ్మకం ఉన్నది. యమామ యుద్ధములో వారి ఈ స్వప్నము పూర్తి అయ్యేను. చాలా ధైర్య సాహసాలతో యుద్ధము చేయుచు వారు అమరులైరి. వారు ఏ శత్రువుతో పోరాడుచుండిరో వారిపై అన్సారులతో కూడిన వీరి వర్గం చివరికి విజయం సాధించినది. వారు అమరులైనారు. అయినా కూడ వీరి మిత్రులు శత్రువును జయించారు. మరల అబూ సయీద్ ఖుద్రి (ర) ఇలా తెల్పిరి. యుద్ధంలో వారి ముఖముపై ఖడ్గపు గాయాలు అధికముగా ఏర్పడగా వారిని గుర్తించలేక పోయిరి. వారి పార్థివ దేహంను వారి శరీరపు ఒక భాగపు చిహ్నము ద్వారా గుర్తించిరి.

(తబ్కాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్ సంపుటి 4, పుట 31)

చరిత్ర మనకు మరో అనుచరులైన హారమ్ బిన్ మల్‌హాన్ గురించి తెలుపుచున్నది. ఈ నవ యువకుడు నవ యువకులకు, ఇతరులకు ఖుర్ఆన్ నేర్పడంలో. పేదలకు అస్‌హాబే సుప్పకు సేవలందించడంలో ముందుండేవారు. మాకు ఇస్లాం గురించి తెలియజేయుటకు, మావారు కూడ ఇస్లాంలో చేరుటకు ప్రచారము కొరకు మాతో కొందరిని పంపగలరని బనీ ఆమిర్ ఒక బృంద రూపంలో వచ్చి విన్నవించగా, ఆ సమయంలో కూడ వారి సంకల్పం సరిగా లేకుండెను. కాని వారు వేడుకున్నందుకు మీరు నమ్మదగిన వ్యక్తులు కారని గ్రహించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో మీ వలన నాకు నష్టము వాటిల్లవచ్చును. నేను పంపినచో మీ ప్రజలు వారికి నష్టము కల్గించెదరని సమాధానం ఇచ్చిరి. అందుకు ఆ బృంద నాయకుడు అప్పటి వరకు అతడు ఇస్లాంను స్వీకరించకున్నను నేను వారి పూర్తి బాధ్యతను వహించెదనని, అందరు నా సంరక్షణలోనే ఉండెదరని నమ్మబలికెను. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హరమ్ బిన్ మల్‌హాన్‌ను అధ్యక్షునిగా చేసి ఒక బృందమును బనీఆమిర్‌తో పంపిరి. ఈ బృందం అక్కడికి చేరుకున్న తరువాత ఏదో అపాయమున్నదని, వీరి ఉద్దేశము సరిగా లేదని హరమ్ బిన్ మల్‌హన్‌కు అనుమానము వచ్చినది. వారి వ్యవహారం సరిగా లేకుండెను. వారి ఆలోచనలు సరిగా లేవని వారి వ్యవహారం ద్వారా అంచనా వేసిరి. అందుకే వారు తమ మిత్రులతో రక్షణ చర్యలు చేపట్టాలని తెలియజేసిరి. జాగ్రతగా ఉంటూ అందరు ఒకే సారి పోకూడదని వారు తోటి వారికి నచ్చజెప్పిరి. ఎందుకనగా ఒకవేళ వారు ఒకేసారి అందరిని చుట్టు ముట్టినచో అందరికి ఒకే సారి నష్టము చేకూర్చవచ్చును. అందుకే మీరందరు ఇక్కడే ఉండండి. నేను మరొక వ్యక్తి అక్కడికి వెళుతాము. ఒకవేళ వారు మాతో మంచిగా వ్యవహారించినచో మీరు కూడ రావచ్చును. ఒకవేళ వారు మాకు నష్టము కలిగించినచో మీరు పరిస్థితులను బట్టి తిరిగి వెళ్ళడమా? లేకా వారితో పోరాటం చేయటమా? లేక అక్కడే ఉండడమా? ఏదో ఒక నిర్ణయము తీసుకోగలరు. హరమ్ బిన్ మల్‌హాన్ వారి అనుచరులు వారి వద్దకు చేరుకోగా బనీ ఆమీర్ నాయకుడు ఒక వ్యక్తికి సంజ్ఞ చేయగా అతడు వెనుక నుంచి హరమ్ బిన్ మల్‌హాన్ పై బర్చితో దాడి చేసెను. వారి మెడ నుండి రక్తము చిందించడం మొదలయ్యెను. వారు ఆ రక్తమును తమ చేతులలో తీసుకొని ఇట్లనిరి. కాబా దేవుని ప్రమాణము! నేను సఫలమైనాను. వారి మరో అనుచరున్ని వారు హత్య చేసిరి. ఆ తరువాత క్రమముగా 70 మందిని వారు ఒక పథకము ప్రకారం హత్యచేసిరి. కేవలం ఒకరు లేదా ఇద్దరు తప్పించుకొనిరి. వారు మోసం చేస్తూ వీరిని దౌర్జన్యముగా హత్య చేయుచున్నప్పుడు వారిట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! మా త్యాగములను ఆమోదించుము. మా పరిస్థితిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెల్పుము. ఎందుకనగా ఇక్కడి సమాచారాన్ని చేరవేయడానికి ఎలాంటి మార్గం కనబడడం లేదు. కనుక హజ్రత్ జిబ్రాయిల్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అనుచరుల సలాం అందించి అక్కడి పరిస్థితులు అమరత్వంను గూర్చిన సమాచారం అందించెను. వారందరు అమరులైనారని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం (మదీనాలో ఉన్నా) అనుచరులకు సమాచార మందించిరి. నేను తెల్పినట్లుగా వారు 70 మంది అనుచరులు. వారి అమరత్వము వలన హుజూర్ (స) కు చాలా పెద్ద దు:ఖము కలిగెను. హుజూర్(స) 30 రోజుల వరకు ఆయా వర్గములకు వ్యతిరేకముగా ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ఈ హింసకు పాల్పడిన వారిని నీవే శిక్షించుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అమరత్వములను చాలా గొప్ప అమరత్వముగా వర్ణించిరి.

(సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వ రజి, హదీస్ 4091)

ఈ ప్రేమానురాగము, ధర్మము కొరకు మహా గొప్ప త్యాగము చేయుటను గూర్చి ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇట్లనిరి: "ప్రేమ అన్ని పనులు చేయించును. ఒక వ్యక్తి ఒకరి ప్రేమికునిగా మారినచో. అతని ప్రియుని కోసం అతడేమేమి చేయకుండును." మరల వారు (అ) ప్రపంచీకుల ఒక ఉదాహరణను కూడ తెల్పిరి. "ఒక మహిళ ఒకరిని ప్రేమించెను. ఆ మహిళను బయటికి తీసుకవచ్చి ఎన్నో విధాలుగా బాధించేవారు. అయినా కూడ ఆ మహిళ నాకు ఆనందము కల్గుతుంది అని సమాధానం ఇచ్చెను. చూడండి ఈ మోసపూరితమైన ప్రాపంచిక ప్రేమలో నిమగ్నమైనవారే కష్టాలను, నష్టాలను భరించుటలో ఒక ఆనందమును చవిచూస్తున్నప్పుడు, దేవుని ప్రేమకు అంకితమైనవారు, అతని ఆస్థానంలో సర్వస్వమును సమర్పించుటకు సిద్ధముగా ఉన్నవారు అట్టి కష్టములో, ప్రయత్నంలో ఎంతటి అభిరుచిని చవిచూసెదరో ఒక్కసారి ఆలోచించండి." మరల వారిట్లు తెల్పిరి. "అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం పరిస్థితులు చూడండి. మక్కాలో వారికి ఎన్ని బాధలు కలిగినవి. వారిలో కొందరు పట్టుబడిరి, రకరకాల ఇబ్బందులకు గురి చేసిరి. బాధలు పెట్టిరి. పురుషులే కాక స్త్రీలు కూడ ఎంతటి బాధలను ఎదుర్కొన్నారనగా వాటిని ఊహించుకున్నచో శరీరం కంపించును. ఒకవేళ వారు మక్కా వారితో కలసిపోయినచో బాహ్యముగా వారికి చాలా గౌరవము లభించేది. ఎందుకనగా వారు పరస్పరం సోదరులే. కాని వారిని బాధలు, ఇబ్బందుల తూఫాన్‌లో కూడ సత్యముపై నిలిచినట్లు చేసిన వస్తువు ఏమిటి? సత్యము పట్ల వారికి గల ప్రేమ వారి హృదయములో ఉన్నందు వలనే వాటిలో వారు ఆనందమును , సంతోషమును పొందినారు."

మరల వారు (అ) ఆ సంఘటను తెల్పుచు ఇట్లనిరి. "ఒక అనుచరుడిని గూర్చి ఇలా లిఖించబడింది. అతని చేతులు నరికి వేయాలని చూడగా నేను వజూ చేసుకుంటానని తెలుపెను. చివరికి నీ తల నరికినచో ఏమి చేయుదువనగా నేను సాష్టంగ పడెదనని తెల్పుచూ మరణించిరి. ఆ సమయంలో వారు ఇలా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఇక్కడి సమాచారమును అందించుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో మదీనాలో ఉండిరి. జిబ్రాయిల్ అలైహిస్సలాం హుజూర్ (స) వద్దకు చేరుకొని అస్సలాము అలైకుం తెలిపెను. అందుకు హుజూర్ (స) అలైకుం అస్సలాము అని సమాధానం ఇచ్చిరి. ఆ తరువాత జరిగిన సంఘటన గూర్చి జిబ్రాయిల్ తెలిపెను. మొత్తానికి అల్లాహ్ తాలాచే లభించిన ఆనందము తరువాత ఒక కీటకము వలె నలిగి మరణించుటకు కూడ సిద్ధమగుదురు. (ఏ విధముగానైతే కాబా దేవున్ని పొందినామని ఒక అనుచరుడు అనెను. అలాగే) కఠినాతి కఠినమైన బాధలు కూడ విశ్వాసికి సులభమైపోవును. హతమగుటకు సిద్ధమగుటయే విశ్వాసి లక్షణము. ఒకవేళ ఏ వ్యక్తినైన నీవు క్రైస్తవుడివైపో లేదా హతమార్చబడెదవని ఒకరిని అన్నచో అతని నోటి వెంట ఏ పదము వచ్చునో చూడవలెను. అతడు మరణించుటకు సిద్ధమగునా? లేదా క్రైస్తవుడగుటకు ప్రాధాన్యత నిచ్చునా? ఒకవేళ అతడు మరణించుటకు ప్రాధాన్యత ఇచ్చినచో అతడు నిజమైన విశ్వాసి అనబడును. లేనిచో అతడు అవిశ్వాసి అగును. విశ్వాసులు ఎదుర్కొను కష్టముల వలన వారు అంతర్గతంగా ఆనందపడుతారు. ఈ ఆపదలో ఆనందము లేనిచో సందేశహరులు కష్టములను ఒక సుదీర్ఘ కాలము పాటు ఎందుకు భరించెదరో ఒక్కసారి ఆలోచించుము."

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 308-309)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి అనుచరులలో ఎటువంటి స్ఫూర్తిని నింపెనగా మరణించే సమయమున కూడ కాబా దేవుని ప్రమాణము మేము సఫలమైనాము , మేము దేవున్ని పొందినాము అని అనసాగిరి. వీరు సత్కార్యములు చేసేవారు. వారిపై దౌర్జన్యములు చేయబడినప్పుడు తిరిగి దౌర్జన్యమునకు దిగే బదులు త్యాగములు చేసేవారు. మేము అమరులైనాము. లేదా అమరులైనచో మేము స్వర్గములో ప్రవేశిస్తామని నేడు కొన్ని వర్గములు అంటున్నాయి. వారిలా లేకుండిరి. వారు హింసకు వ్యతిరేకముగా యుద్ధము చేసేవారు. హింసను వ్యాపింపజేసే వారు కాదు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్రూ ఒక అన్సాని అనుచరుడు. వీరు ఒహద్

యుద్ధములో అమరులైరి. వారు తమ కుమారునికి అందరికన్న ముందు నేనే అమరుడిని అవుతానని తెలుపుకొనెను. బహుశా వారు ఒక స్వప్నము చూసి ఉండవచ్చును లేదా అల్లాహ్ తాలా ద్వారా ఏదైన సంజ్ఞ పొంది ఉండవచ్చును. మరల తన కుమారుడితో ఇట్లనెను. నా మరణం తరువాత నీవు నీ సోదరిమణులను జాగ్రతగా చూసుకొనుము. వారికి కుమార్తేలు ఉండిరి. నేను ఒక యూదుని నుండి అప్పు తీసుకున్నాను. ఆ అప్పును నా ఖర్జూర తోటలు ఫలములిచ్చినప్పుడు వాటి ద్వారా నా అప్పును తీర్చివేయుము.

(సహిబుఖారి, కితాబుల్ జనాయిజ్, హదీస్ సంఖ్య 1351)

ఇది అల్లాహ్ తాలా పట్ల వారికి గల ప్రేమ, నిష్ఠాపరత, పవిత్రత, హక్కులను నెరవేర్చు ప్రమాణికము. యుద్ధంనకు వెళ్ళుచున్నాడు, జీవితంపై ఎలాంటి ప్రీతి లేదు. ఎలాంటి బాధ లేదు. పైగా నేను అమరత్వంను పొందువారిలో అందరి కన్న ముందుగా అమరత్వంను పొందెదనను సంతోషం వారికి ఉండెను. నాకు వయస్సుకు వచ్చిన కుమార్తేలు ఉన్నారు, వారి సంరక్షణ బాధ్యతలను చూసుకోవాలనే ఆలోచన ఎక్కడ కనిపించడం లేదు. వారి హక్కులను నెరవేర్చుటకు ముందుగా వారికి దేవునిపై పూర్తిస్థాయి నమ్మకం గలదు. ఆపై తన కుమారుడికి నీవే ఇంటికి పెద్దవాడివై ఇంటి బాధ్యతలను పూర్తి చేయాలని, చెల్లెలను సరిగా చూసుకోవాలని ఆ తరువాత అప్పును గూర్చిన ఆవేదన కూడ లేకుండెను. ఎందుకనగా ఒక యూదుని నుండి అప్పు తీసుకున్నను. దానిని నీ సామాగ్రితో చెల్లించమని చెప్పకుండా ఇన్శా అల్లాహ్ తాలా తోటలపై వచ్చే ఆధాయంతో తీర్చమని తెలిపెను. నీపై ఎలాంటి భారంను వేయడం లేదు. నేను కేవలం నీ బాధ్యతలను గుర్తు చేయుచున్నాను. ఒక ఇస్లాం ఆదేశానుసారం నేను నీకు హితోపదేశం చేస్తున్నాను. అప్పును తీర్చుట తప్పని సరి. అప్పును చెల్లించిన తరువాతనే నీవు నా ఆస్థికి వారసుడ వగుదువు. ముందుగా చేయవలసినది, ముందుగా చెప్పవలసినది ఏమనగా అప్పును తీర్చుము.

హజ్రత్ అబ్దుల్లాహ్ అమరత్వంనకు, అతని త్యాగానికి అల్లాహ్ తాలా ఏ విధముగా అనుగ్రహించెనో చూడండి. ఆ విషయము ఈ విధముగా లభించును. హజ్రత్ అబ్దుల్లాహ్ కుమారుడిని దు:ఖములో చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కుమారుడిని పరామర్శించి ఇట్లు ధైర్యము నిచ్చిరి. నేను నీకు ఒక సంతోషకరమైన విషయమును తెలియజేసెదను. అమరులైనా తరువాత అల్లాహ్ తాలా మీ తండ్రిని తన ఎదుట కూర్చోబెట్టుకొని ఇట్లు అనెను. నాతో నీవు ఏది కోరినా నేను పూర్తి చేయుదును. హజ్రత్ అబ్దుల్లాహ్ తన దేవునితో ఇట్లు కోరుకునెను. ఓ నా దేవుడా! నేను నీ దాసునిగా నీ హక్కు చెల్లించలేదు. నీ ముందు ఏ ముఖము పెట్టుకొని అడుగను. నీ దయ, కరుణతో ఏదో ఒకటి నీవే అనుగ్రహించుము. అనంతరం ఇట్లనిరి. ఓ అల్లాహ్! అయినను నీవు నా కోరికను అడిగినందున నన్ను నీవు మరల ప్రపంచములో పంపుము. తద్వారా నేను నీ ప్రవక్త వెంట నిలచి శత్రువులను ఎదురించి మరల అమరత్వమును పొంది నీ దగ్గరకు రావాలని కోరుకుంటున్నాను. మరణించిన వ్యక్తిని తిరిగి ప్రపంచమునకు పంపించనని నేను నిర్ణయించినందున నీ ఈ కోరిక పూర్తి చేయలేనని అల్లాహ్ తాలా సమాధానం ఇచ్చెను.

(మజ్మఅ జవాయిద్ సంపుటి 9, పుట 389, హదీస్ 15756)

అందుకే నీ కోరిక నేను తీర్చలేక పోవుచున్నాను. ఆ తరువాత ఇన్శా అల్లాహ్ అమరునికి లభించే స్థాయి వారికి తప్పక లభిస్తుంది.

అదే విధముగా మరొక అనుచరుడు హజ్రత్ అమర్ బిన్ జమూహ్ త్యాగ స్ఫూర్తి ప్రస్తావన ఇట్లు గలదు. వారికి కాలు నొప్పి ఉన్నందున కుంటు కుంటూ నడిచే వారు, చాలా బాధ ఉండేది. అందువలనే బదర్ యుద్ధంలో పాల్గొనకూడదని వారి పిల్లలు వారిని నిలువరించిరి. ఒహద్ యుద్ధం జరుగుచున్నప్పుడు, శత్రువులు దాడి చేసినప్పుడు , అవిశ్వాసులు ముసల్మానులపై దాడి చేయుటకు ఏకమైనప్పుడు, వారు తమ కుమారులతో ఇలా అనిరి. ఇప్పుడు మీరు ఏమి అనుకున్నా పర్వాలేదు కాని నేను మాత్రం మీ మాట వినను. నేను తప్పకుండా యుద్ధంలో పాల్గొంటాను. కావున వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇట్లు వేడుకొనిరి. నా కాలి నొప్పి వలన నా కుమారులు నన్ను యుద్ధంలో పాల్గొనకూడదని నన్ను నిలువరిస్తున్నారు. కాని నేను మాత్రం మీతో కలసి యుద్ధంలో పాల్గొనాలని ఆశించుచున్నాను. అల్లాహ్ తాలా నా కోరికను తప్పకుండా నెరవేర్చుగాకా!, అల్లాహ్ తాలా నాకు తప్పకుండా అమరత్వం అనుగ్రహిస్తాడని, నా కుంటి కాలు వలన నేను స్వర్గములో ప్రవేశిస్తానని అల్లాహ్ ప్రమాణముగా ఆశిస్తున్నాను. నీ అనారోగ్యం కారణముగా నీపై యుద్ధం విధి గావించకున్నను, నీవు ఇటులనే కోరుకుంటున్నచో నీవు పాల్గొనవచ్చునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతినిచ్చిరి. ఆపై వారి కుమారులను కూడ మీరు వారిని నిలువరించకుము అని నచ్చజెప్పిరి. కనుక వారు ఒహద్ యుద్ధంలో పాల్గొని, ఓ అల్లాహ్! నాకు అమరత్వంను ప్రసాదించుము, నా కోరిక నెరవేర కుండానే నన్ను తిరిగి మా ఇంటికి పంపించకుము అని దుఆ చేసిరి. చివరికి వారు వారి కోరిక ప్రకారం ఒహద్ మైదానములో అమరులైరి.

(అసదల్ ఘాబా సంపుటి 7, పుట 688,689)

వీరు విశ్వాసంలో చాలా ముందుండిరి. ఏ అనుచరుని సంఘటనను తీసుకున్న నమ్మకములో దృఢముగా ఉండిరి. వినమ్రత, అల్లాహ్ తాలాకొరకు త్యాగములు సమర్పించుటకు సదా సిద్ధముగా ఉండేవారు.

హజ్రత్ అబూతల్హ రజియల్లాహు అనుహు విల్లు విద్యలో చాలా నైపుణ్యం గలవారు. ఒహద్ యుద్ధంలో వారు విల్లుతో బాణాలు సంధించి తన నైపుణ్యాన్ని ప్రదర్శించిరి.

(షహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, మనాకిబ్ అబుతల్హాహ్ అన్సారి. హదీస్ 3811)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ఇలా తెల్పిరి, అబూతల్హకు బాణాలు అందించుము. ఎందుకనగా వారు చాలా వేగంగా బాణాలు సంధించెదరు. అంతేగాకా వారి బాణాలు ఖచ్చితమైన లక్ష్యాన్ని చేరుకుంటాయి. ఇలా ఒహద్ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందట ధైర్యముతో, నిర్భయముగా ఢాలుగా నిలబడే అనుగ్రహము అబూతల్హకు లభించెను.

(సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్‌లు అబూతల్హాహ్ అన్సారి (ర), హదీస్ సంఖ్య 3811)

నిర్భయముగా, నిస్సంకోచముగా యుద్ధములో అతి భయంకరమైన చోట నిలబడి యుద్ధ విన్యాసాలు చూసించేవారు. తద్వారా ఇస్లాం నాశనం చేయాలనుకునే శత్రువులతో సులువుగా పోరాడవచ్చును. ఆపై ప్రపంచములో శాంతి భద్రతలను నెలకొల్పవచ్చును. నేను ముందుగా తెల్పినట్లు వారు దౌర్జన్యము చేయుటకు యుద్ధం చేయలేదు. శత్రువులు వారిపై దాడి చేసినప్పుడు వారి పిరికితనంను ప్రదర్శించలేదు. వారు కేవలం ధైర్య, సహసాలను ప్రదర్శించిరి. కేవలం వారు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకే తమ శక్తి సామార్థ్యములన్నింటి ఉపయోగించేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. “కారణములు శున్యమైనను అల్లాహ్ తాలా తరుపున తెలిపిన విషయము జరిగితీరును.సాధానలకు ఎంతటి విలువ గలదు? ఏ మాత్రం లేదు. నా మార్గములో వెళ్ళిన వ్యక్తి **మురాఘమన్ కసీరన్** (అన్నిసా: 101) అనగా అనేక అవకాశాలు ఆహారములు పొందుతారని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. సదుద్దేశముతో ముందడుగు వేసిన వ్యక్తికి తోడుగా అల్లాహ్ తాలా ఉండును. ఒకవేళ మానవుడు వ్యాధికి గురి అయినను అతని వ్యాధిని దూరము చేయును. అనుచరుల ఉదాహరణలను చూడుము. గౌరవనీయ అనుచరులలో ప్రవక్తలందరి ఉదాహరణలు గలవు. అల్లాహ్ తాలా కర్మలనే ఇష్టపడును. వారు మేకల వలె తమ ప్రాణాలను సమర్పించిరి. వారి ఉదాహరణ హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాంతో ప్రారంభమైన ప్రవక్తృత్వం విధానంనకు అనుగుణముగా కలదు. కాని అనుచరులు ఆ విధానాన్ని మిక్కిలి తళతళలాడునట్లు చేసిరి. అంతేఆ వినమ్రత, స్వచ్ఛ అని దేనిని అంటారో వారు నిరూపించి చూపారు. హజ్రత్ ఈసా అలైహిస్సలాంను గూర్చి ఏ మాత్రం చర్చించకుము. మూసా అలైహిస్సలాంను ఎవరు విక్రయించలేదు, కాని హజ్రత్ ఈసా (అ)ను వారి అనుచరులు కేవలం ముప్పై రూపాయలకే అమ్మివేసిరి. హజ్రత్ ఈసా అలైహిస్లసాం పట్ల వారి అనుచరులకు అనుమానముండేనని పవిత్ర ఖురఆన్ ద్వారా తెలియును. అందుకే వారు మాయిదాహ్ (వరముల పళ్ళేము) దింపమని అడిగిరి. **వ నఅలము ఖద్ సదక్తనా** అనగా నీవు సత్యవంతుడవా లేకా అసత్యవంతుడవా బుజువగును అని పరీక్షించిరి. దీని ద్వారా వరముల పళ్ళేము దిగనంత వరకు వారికి నమ్మకము కలుగలేదని తెలుస్తున్నది. మరల అనుచరులు ఎంత కష్టమైన జీవితము గడిపినారో అందుకు ఉదాహరణలు మరెక్కడ లభించవు. అనుచర వర్గము విచిత్ర వర్గము. గౌరవించదగిన, ఆచరించదగిన వర్గమది. వారి హృదయములు నమ్మకంతో నిండి యున్నవి. నమ్మకము కల్గిన తరువాత ముందు ధనమును ఖర్చు చేయుటకు మనస్సు కోరును. నమ్మకము పెరిగిన తరువాత అల్లాహ్ తాలా కొరకు ప్రాణము సైతం త్యాగము చేయుటకు సిద్దమైతారు.

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 42, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఈ నమ్మకము కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వలన దినదినము పెరుగుచూనే పోవుచుండెను. అనుచరుల రోజువారి పనులు కూడ ప్రవక్తతో ప్రేమను వ్యక్తపర్చు విధముగా విచిత్ర దృశ్యములను చూపుచుండేవి. ఎలా అవకాశము లభించును. ఎలా ప్రేమను చూపవలెనని వారు ప్రయత్నించేవారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ గురించి ఇట్లు ప్రస్తావన గలదు. సామాన్య రోజులలో కూడ ఎలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమ, విశ్వసనీయత చూపాలని ఆలోచించేవారు. ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. ఒకసారి వారు తన కుమారుడు హజ్రత్ జాబిర్ (ర)తో ఒక తీపి వంటకమును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహమునకు పంపెను. కుమారుడు తిరిగి

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 19 APR 2018 Issue No. 16

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఇంటికి వచ్చినప్పుడు వారు కుమారునితో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమైన ఉపదేశించారా? అని అడిగిరి. అందుకు కుమారుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జాబిర్ మాంసం తెచ్చావా అని అడిగిరని సమాధానం ఇచ్చెను. అందుకు నా ప్రియమైన నాయకుడికి మాంసం కావాలనే కోరిక గలదని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ గ్రహించి, వెంటనే ఇంట్లో ఉన్న ఒక మేకను కోసెను. ఆ తరువాత మాంసంను కాల్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పంపిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వంశీయులందరి కోసం దుఆ చేసిరి.

(అల్ జామిఅ అస్హాబుల్ ఈమాన్, సంపుటి 8, పుట 62-63, హదీస్ 5503)

అనుచరులకు ప్రారంభ రోజులలో తమ సమీప బంధువులకు ప్రచారం చేయుడంలో అనేక సమస్యలు ఎదురయ్యేవి. కొన్నిచోట్ల కుమారుడు ముస్లిముధై తండ్రి ముస్లిం కానిచో కష్టములు ఎదురయ్యేవి. ఒక బలహీన ముస్లిం స్త్రీ లేదా పురుషుడు ఇస్లాంలో చేరినచో ఇతర ధనిక బంధువులు వారిని ఇబ్బంది పెట్టేవారు. లేదా వారు అయిష్టతను చూపేవారు. హజ్రత్ అమర్ బిన్ జమూహ్ కంటే ముందు వారి కుమారుడు బైఅత్ చేసెను. తండ్రి విగ్రహారధకుడు. తండ్రికి ప్రచారం చేయు అవకాశం లభించనప్పుడు, వారు వినుటకు సిద్ధముగా లేనప్పుడు వారు ఒక మార్గమును అన్వేషించిరి. వారి ఇంట్లో తన తండ్రి ఆరాధించే విగ్రహంను ప్రతి రోజు రాత్రి తీసి చెత్త బుట్టలో పడేసేవారు. ఉమ్రూ బిన్ జమూహ్ ఆ విగ్రహమును వెదికి మరల తీసుక వచ్చి ఇంట్లో సర్దేవాడు. అంతేగాకా ఎంతో ఆగ్రహంతో ఇలా హెచ్చరించేవాడు. ఒకవేళ నా విగ్రహాన్ని ఇలా ఎవరు చేస్తున్నారో తెలిసినచో నేను వారికి చాలా భయంకరమైన శిక్షను విధించెదను. మరుసటి రోజు కూడ కుమారుడు తన తండ్రి విగ్రహంతో అలాగే వ్యవహరించెను. ఏదో గుంటలో కనబడగానే వారి తండ్రి దానిని ఇంటికి తీసుక వచ్చేవారు. ఇలా ఒక రోజు హజ్రత్ ఉమ్రూ తన విగ్రహాన్ని చాలా బాగా కడిగి, సవరించి ఆ విగ్రహం ప్రక్కనే తన ఖడ్గమును పెట్టెను. ఆ తరువాత ఆ విగ్రహంతో నీ పట్ల ఇలా ఎవరు వ్యవహరిస్తున్నారో నాకు తెలియడం లేదు, అందుకే నేను నీ ప్రక్కన ఖడ్గమును ఉంచాను. కావున ఇకపై నీవే నిన్ను కాపాడుకొనుము అని సంబోధించెను. మరుసటి చూడగా మళ్ళీ విగ్రహం మాయమైపోయింది. వెదుకగా ఒక మురికి గుంటలో కుక్క మెడకు వ్రేలాడదీసి కనిపించెను. ఆ దృశ్యమును చూసి హజ్రత్ ఉమ్రూ ఆలోచనలో పడెను. నేను భగవంతుడని ఇన్ని రోజులుగా నమ్మిన ఆ విగ్రహం ప్రక్కకు ఖడ్గము పెట్టినను అది తనను తాను కాపాడుకోలే పోయింది. అలాంటి నన్ను ఎలా కాపాడుతుంది. తుదకు అలసిపోయి అమర్ బిన్ జమూహ్ విగ్రహంను సంబోధిస్తూ ఇట్లనిరి. ఒకవేళ నీవు నిజమైన దేవునివే అయినచో నీవు ఇలా కుక్క మెడలో వ్రేలాడే దానివి కావు. అందుకే సర్వోన్నతుడైన అల్లాహ్‌ను విశ్వసించెదను. అతడే సిరిసంపదలను అనుగ్రహించును. అతడే సమన్యాయము చేయువాడు. అన్సారులలో అందరి కన్న చివరిగా ఇస్లాంను స్వీకరించింది ఉమ్రూ బిన్ జమూహ్‌యేనని తెలుపడం జరుగుతుంది.

(అసదుల్ ఘాబా, సంపుటి 7, పుట 688)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తమ అనుచరులతో గల ప్రేమ విధానము వారి పవిత్ర శక్తి వలన అనుచరులకు అల్లాహ్ తాలాతో ఏర్పడిన సంబంధము, అల్లాహ్ తాలా కూడ ఒక్కోసారి నేరుగా లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంద్వారా వారిని కరుణించేవాడు.

హజ్రత్ ఉబైబిన్ కాబ్ నకు అల్లాహ్ తాలాతో ఒక ప్రత్యేక అనుబంధము ఉండేది. దానిని గూర్చి బుఖారిలో ఈ విధముగా గలదు. నేను నీకు పవిత్ర ఖుర్ఆన్ చదివి వినిపించాలని అల్లాహ్ తాలా నన్ను ఆదేశించాడని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో అనిరి. నేను మీకు పవిత్ర ఖుర్ఆన్ చదివి వినిపించాలని అల్లాహ్ కోరుచున్నాడని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన అనుచరులతో తెల్పుచున్నారు. అందుకు హజ్రత్ ఉబైబిన్ కాబ్ ఆశ్చర్యముతో అల్లాహ్ తాలా నా పేరును ఉచ్చరించి ఆదేశించాడా? అడిగిరి. అవును నీ పేరు పలికి అల్లాహ్ తాలా అన్నాడని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. ఫలితముగా హజ్రత్ ఉబై బిన్ కాబ్ మనోభావాలకు గురి అయ్యి రోధించసాగెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి లం యకునిల్లజీన కఫరు అనగా అల్ బయ్యినా అధ్యాయమును పఠించి వినిపించిరి.

(సహి బుఖారి, కితాబు తఫ్సీరుల్ ఖుర్ఆన్, హదీస్ 4960,4961)

ఈ విషయమును విని మీరు చాలా సంతోషించి ఉంటారని ఒకరు ఉబై బిన్ కాబ్‌ను అడిగిరి. అల్లాహ్ తాలా శుభములు, వరములను చూసి గుర్తు చేసుకొని ఆనందపడమని అల్లాహ్ తాలా చెప్పినప్పుడు నేనెందుకు సంతోషించకుండా ఉంటానని వారు సమాధానమిచ్చిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 111)

హజ్రత్ ఉబైబిన్ కాబ్ పవిత్ర ఖుర్ఆన్ పట్ల చాలా అవగాహన కల్గి ఉండేవారు. ఒక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఇలా ప్రశ్నించిరి. ( ఈ విషయాన్ని నేను గత రెండు మూడు వారాలకు పూర్వం కూడ తెల్పినాను.) పవిత్ర ఖుర్ఆన్‌లోని ఏ సూక్తి అన్నిటి కన్న వైభవోపతమైనది. అందుకు వారు ముందుగా అల్లాహ్ మరియు అతని ప్రవక్తకే ఈ విషయము బాగుగా తెలియునని సమాధానం ఇచ్చిరి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పదే పదే ప్రశ్నించగా వీరు ఆయతుల్ కుర్సి అన్నిటి కంటే వైభవోపేతమైనదని సమాధానం ఇచ్చిరి. ఆయతుల్ కుర్సి విషయంలో నేను ఈ ఉల్లేఖనం గూర్చి కూడ తెలిపాను. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పట్ల ఎంతో సంతోషంను వ్యక్త పర్చిరి. ఆపై ఓ ఉబై ! అల్లాహ్ తాలా నీ విజ్ఞానాన్ని శుభప్రదం చేయుగాకా అని దీవించిరి. వాస్తవానికి ఆయతుల్ కుర్సియే అన్నిటి కన్న వైభవోపేతమైన సూక్తి. (సునన్ అబి దావూద్ కితాబుల్ వితర్, బాబ్ మా జా ఫి ఆయతుల్‌కుర్సి హదీస్ 1460) మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి సంవత్సరం వారితో కలసి పూర్తిగా పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించిరి. (కంజీలుల్ ఆమాల్ సంపుటి 13, పుట 266 హదీస్ 36779) హజ్రత్ ఉమర్ అనుమతితో వీరు ప్రజలకు పవిత్ర ఖుర్ఆన్‌ను నేర్పించేవారు. తఫ్సీర్ కూడ వివరించేవారు. (సహి బుఖారి, కితాబు స్వలాతు, హదీస్ 2010) ఈ విధముగా అనుచరులు ప్రగతి చెందుతూ తమ ఉన్నత స్థాయి వరకు చేరుకొనిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. " ప్రగతి క్రమేణా జరుగుతుంది, కావున అనుచరులు కూడ క్రమేణా ప్రగతి చెందినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను చూసి పూర్తి స్థాయిలో ప్రగతి సాధించాలని ఆశించేవారు. కాని ఈ ఉన్నత స్థాయి ప్రగతి ఒక సమయంను కోరుకునెను. చివరికి అనుచరులు ప్రపంచము ఎన్నడు పొందని దానిని పొందిరి. ఎవరు చూడని దానిని వారు చూసిరి."

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 52, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులను గూర్చి తెల్పుచూ మరొక సందర్భమున ఇలా తెల్పిరి. " అనుచరుల కాలమును చూసినచో వారు చాలా సాధారణముగా ఉండేవారు. దైవశాసన కాంతులతో వారు ప్రకాశించేవారు. మానసిక మలినము నుండి పవిత్రముగా ఉండేవారు. **ఖద్ అఫ్లహ మన్ జక్కహా**నకు ప్రతి రూపంగా ఉండేవారు."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 15, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లు తెల్పిరి: " అనుచరులు ఎంతగా సత్యమును చూపినారనగా కేవలం విగ్రహాధన, అన్యారాధనను వీడడమే కాకుండా ప్రాపంచిక కోరికను కూడ వీడడమే కాకుండా, వాస్తవానికి తమలో ప్రపంచ ఆకాంక్షయే లేకుండా తమ మనస్సును చేసుకొనిరి. వారు దేవున్ని చూడసాగిరి. దైవ మార్గములో వారెంతగా సమర్పితులైనారనగా వారిలోని ప్రతి ఒక్కరిలో ఇబ్రాహీమ్ కనిపించ సాగెను."

(మల్ఫూజాత్ సంపుటి 6,పుట 137)

మరల ఇట్లనిరి: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక శరీరము వలె ఉండిరి. వారి అనుచరులు వారి అవయవముల వలె ఉండిరి."

(మల్ఫూజాత్ సంపుటి 6,పుట 279)

అనుచరుల సరియైన స్థాయిని గుర్తించు అనుగ్రహము అల్లాహ్ తాలా మనందరికి కలిగించుగాకా! వారి అడుగుజాడలలో నడుచుచు తమ వినమ్రత, విధేయతను పెంచుకొనుటకు అనుగ్రహించుగాకా!.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz